
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కరీంనగర్
16
ఆదివారం 7 జనవరి 2018





నేడు 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్'

ముత్యాల ముగ్గుల పోటీ

- వేదిక కరీంనగర్ భగత్‌నగర్ వివేకానంద పాఠశాల...
- ఉదయం తొమ్మిది గంటల నుంచి ప్రారంభం

◆ కరీంనగర్ కల్చరల్

13లో

కార్పొరేషన్‌కు కొత్త హంగులు...

- కార్యాలయంలో పాత భవనం కూల్చివేత
- వాహనాలకు రంగులు
- మంత్రి 'కేటీఆర్', స్వచ్ఛ సర్వేక్షణ్ బృందాల పర్యటన ఎఫెక్ట్

13లో

◆ కరీంనగర్ టౌన్



ట్రాక్టర్‌లకు రంగులు వేయిస్తున్న మేయర్

ఐటీ టవర్‌తో వెయ్యి మందికి ఉద్యోగాలు

- అభివృద్ధితో ప్రజల రుణం తీర్చుకుంటాం
- చిరస్థాయిగా నిలిచేలా రూ.250 కోట్ల పనుల పైలాన్ ఆవిష్కరణ
- 2019 ఎన్నికల్లో రాష్ట్రంలోనే రెండో నగరంగా అభివృద్ధి చేస్తాం
- ఎమ్మెల్యే గంగుల కమలాకర్

13లో

◆ కరీంనగర్ టౌన్

మిషన్ కాకతీయ నాలుగో విడతకు

గ్రీన్ సిగ్నల్

- 301 చెరువుల పునరుద్ధరణకు అనుమతుల జారీ
- రూ.76.5 కోట్లు మంజూరు
- ఈ నెలాఖరుకు టెండర్ ప్రక్రియ పూర్తి
- ఫిబ్రవరిలో పనులు ప్రారంభం

మిషన్ కాకతీయ నాలుగో విడతకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఉమ్మడి జిల్లా పరిధిలో 301 చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈనెల 15లోగా టెండర్లను పిలిచి ఫిబ్రవరి మొదటి వారం నుంచి పనులు చేపట్టేందుకు నీటి పారుదలశాఖ ఏర్పాట్లు చేస్తున్నది. ఇప్పటి వరకు చేపట్టిన మూడు విడతల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని, నామమాత్రంగా మట్టి తరలింపు చేపట్టి బిల్లులు పొందినట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల రికార్డుల్లో వెల్లడయింది. కాంట్రాక్టర్లు, అధికారుల మధ్య అవగాహనతోనే అవినీతి జరిగినట్లు విమర్శలు వచ్చాయి.. నాలుగో విడత పనుల్లో ఈ తప్పులు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్



7లో

పనులు వేగవంతం చేయాలి..

- మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 12 నుంచి 25 తేదీ లోపు బల్క్‌వాటర్ ట్రయల్ రన్
- అధికారులు, ఏజెన్సీలు, ఎమ్మెల్యేలతో సమీక్షా సమావేశం

7లో



ఫిల్టర్‌బెడ్‌ను పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, అధికారులు
సమావేశంలో మాట్లాడుతున్న ప్రశాంత్‌రెడ్డి

◆ తిమ్మాపూర్

కొత్త ఏరియాలకు

వర్షాకాలంలోపు మిషన్ భగీరథ నీరు...

రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్

13లో



◆ తిమ్మాపూర్


మంథని పట్టణ వ్యూ..


ఆలయాల హరివిల్లు..

ఒక ఊరి కథ

నలభీములకు పుట్టిల్లు

- గోదావరి తీరాన శారద నిలయంగా నీరాజనం..
- పలు ప్రత్యేకతలు మంథని సొంతం

మంథని, జనవరి, 6: గల గల పారే పవిత్ర గోదావరినది.. నిత్యం మారుమోగే వేద ఘోష తో మంత్రపురి క్షేత్రం.. అనాదిగా ఆధ్యాత్మిక కేంద్రం, విద్యా వేత్త లు, మేధావులు, నలభీ ములకు నిలయం.. వందల సంవత్సరాలుగా ఘనాపాటి, క్రమపాటిల చతుర్వేద పారాయణా లతో ఆలరారి మంత్రపురిగా, మంత్రకూటమిగా పేరుగాంచిన మంథని ప్రస్తుతం ఆలయాల సమాహారంగా ఆధ్యాత్మికతను పంచుతోంది. గోదావరి తీరంలో వేల సంవత్సరాల క్రితమే మంథని ఓ ఆగ్రహారంగా వెలసింది.


శ్రీమహాలక్ష్మి అమ్మవారు

రాజకీయ నాయకులు, విద్యా వేత్తలకు నెలవు

మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు మంథని నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ఉమ్మడి ఆంధ్రపదేశ్‌కు సీఎంగా, వివిధ శాఖ మంత్రిగా పని చేశారు. దుద్దిళ్ళ శ్రీపాదరావు మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్‌గా పని చేశారు. ఆయన కుమారుడుశ్రీధర్ బాబు మూడు సార్లు గెలుపొంది మంత్రిగా, కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవులు నిర్వహించారు. స్పీకర్‌గా ఉన్న శ్రీపాదరావుపై చంద్రుపట్ల రాంరెడ్డి, మంత్రిగా ఉన్న శ్రీధర్‌బాబుపై పుట్ట మధులు గెలుపొంది రాష్ట్ర రాజకీయాల్లో రికార్డు సృష్టించారు. వందలాంది మంథని వాస్తవ్యులు ఆమెరికా, కెనడా, సింగాపూర్, దుబాయ్, ఆస్ట్రేలియా, బ్రిటన్, రష్య, మల్లేషియా ఇలా ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాల్లో డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, వివిధ రంగాల్లో ఉన్నత ఉద్యో గాల్లో స్థిర పడ్డారు.

పాకశాస్త్ర పావీణ్యులు మంత్రపురి వాసులు

మంత్రపురి అగ్రహారం బ్రాహ్మణులు పాకశాస్త్ర ప్రావీణ్యులుగా రాణిస్తున్నారు. ఇక్కడి బ్రాహ్మ ణులు ప్రవాసం వెళ్లినాడు నేపాల్, కాశ్మీర్, బరోడ, మరాఠ రాజులను మెప్పించారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు వద్ద కూడా పని చేశారు. శాఖాహార వంటలు వండటంలో వీరిది అందవేసిన చెయ్యి. ఇప్పటికీ మంథని బ్రాహ్మణులు వంట చేస్తున్నారంటే శుభకార్యాలకు వచ్చిన అతిథులు లొట్టలేసుకుంటూ తింటారు. వంటల్లో గుమ్మడికాయ బరడా, మోతిచూర లడ్డూ ప్రముఖమైనవి..

అడుగడుగునా ఆలయాలు..

మంథని గోదావిరి తీరంలో గౌతమేశ్వరాలయం ఉంటుంది. ఈ ఆలయ ఆవరణ లోనే శ్రీ కోదండ రామాలయం ఉంది. గోదావ రికి వెళ్ళే ప్రధాన రహదారి పక్కనే ఉన్న మహాగణపతి ఆల యంలో భారీ కాయంతో ఉన్న గణపతి సింధూర రూపంలో అందరినీ ఆలరిస్తుంది. ఇంకొంత దూరం వెళితే దత్తాత్రేయ స్వామి ఆలయం ఉంటుంది. ఈ ఆలయంలోని స్వామి త్రిముఖ రూపంలో శ్వేతవర్ణంలో దర్శనమిస్తారు. ఇదే దారిలో హరిహరసుత అయ్యప్పస్వామి ఆలయం ఉంది. తమ్మిచెరువు కట్ట కింద ఓంకారేశ్వర, షిరిడీ సాయిబాబా, హనుమాన్, లలితాంబిక అమ్మవారి ఆలయాలు ఉన్నాయి. ఓంకారేశ్వర ఆలయంలో వేదప్రదాయిని గాయత్రి మాత విగ్రహ రూపంలో దర్శనమిస్తుంది. కాశీలో మాదిరిగా పడమర వైపు ముఖ ద్వారం కలిగి ఉన్న ఆలయం శ్రీ భిక్షేశ్వర ఆలయం. ఇలాంటి ఆలయాలు మరెక్కడా లేవు. ఈ ఆలయంలో శ్రీకాలహస్తి క్షేత్రం మాదిరిగా వాయులింగం రూపంలో ఉంటారు. రావుల చెరువు కట్ట సమీపంలో ఉన్న శ్రీమహాలక్ష్మి అమ్మవారి మంత్రపురి మాతగా విరాజిల్లుతోంది. పట్టణంలో ఉన్న మరో పురాతన ఆలయం శ్రీ శీలేశ్వర-సిద్ధేశ్వర ఆలయం. ఒకే ప్రాంగణంలో రెండు శివాలయాలున్నాయి. వీణవంక నుంచి మంత్రపురికి వలస వచ్చిన శ్రీ లక్ష్మినారాయణస్వామి పట్టణ నడి బొడ్డున ఉన్న శ్రీ గోవిందరాజుల ఆలయంలో కొలువై ఉండి వందల సంవత్సరాలుగా భక్తుల పూజలందుకుంటున్నాడు. రావుల చెరువు కట్టలో దా దాపు ఐదు సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ మంత్ర కూట గోపిజనవల్లభ(రాధాశ్రీకృష్ణ) ఆలయం భక్తులకు అధ్యాత్మికాన్ని పంచుతోంది. ఆర్యవైశ్యుల ఆడబిడ్డ, ఆరాధ్య దైవం శ్రీ వా సవి కన్యకాపరమేశ్వరి ఆలయాన్ని వైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక దొంతులవాడలో నిర్మించారు. పాతపెట్రోల్ పంపు వద్ద శ్రీ రేణుకాఎల్లమ్మ, బోయినిపేటలో శ్రీ నాగులమ్మ, శ్రీలక్ష్మిదేవర, మైసమ్మ ఆలయాలు భక్తుల కొంగు బంగారంగా ఉన్నా యి. ఐబీ గెస్ట్ హౌస్ వద్ద కాలింగరమ్మ, పోచమ్మవాడలో పెద్ద పోచమ్మ, మధున పోచమ్మ, నలగొండ పోచమ్మ ఆలయాల్లో అమ్మవారు భక్తులచే పూజలందేకుంటున్నారు. బోయినిపేటలో శ్రీబలవీర హనుమాన్, గోదావరి తీరంలో, పెంజేరుకట్ట, రావుల చెరువు కట్టలో, తమ్మిచెరువు కట్టలో, వాగుగడ్డలో, విశ్వబ్రహ్మాణ వీధిలో శ్రీ హనుమాన్ ఆలయాలున్నాయి.


సిద్ధేశ్వరస్వామి


దత్తాత్రేయస్వామి



వంటలు చేస్తున్న నలభీములు



విద్యార్థులు పారాహుషార్..

- ఒత్తిడిని జయిస్తేనే విజయం
- దగ్గర పడుతున్న పరీక్షల కాలం
- పది విద్యార్థుల్లో మొదలైన ఉత్కంఠ
- జాగ్రత్తలు.. ప్రణాళికలు అవసరం

మెట్‌పల్లి, జనవరి 6: పదోతరగతి పరీక్షలు దగ్గర పడుతున్నాయి. ఈ సమయంలో ఒత్తిడిని జయిస్తేనే విజయం విద్యార్థుల సొంతమవుతుంది. మార్చి 15వ తేదీ నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానుండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారులు సన్నద్ధమమయ్యారు. సిలబస్ దాదాపుగా పూర్తి చేశారు. పలు పాఠశాలల్లో రివిజన్‌లు, స్లిప్ టెస్టులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే జిల్లాలో మండలాల వారీగా విద్యాశాఖాధాకారులు మిగిలిన పని దినాలకు రోజువారీ ప్రత్యేక తరగతుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం ఒక గంట పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

ఒత్తిడికి గురి చేసే సంఘటనలు

- తల్లిదండ్రుల సామాజిక ఆర్థిక పరిస్థితులతో ఇతర పనులకు వెళ్లడం.
- పరీక్షల్లో తోటి విద్యార్థులతో పోటిపడ లేక పోవడం. చెప్పిన పాఠాలు అర్థం చేసుకోలేకపోవడం.
- ఎక్కువ మొత్తంలో తక్కువ రోజుల్లో చదవడం.
- ఉపాధ్యాయులు సైతం విద్యార్థులపై ఒత్తిడి పెంచి ఇంటిపని, క్లాసు పని మోతాదు పెంచడం.
- ఇంటి వద్ద పెద్దలు టీవీ చూడడం, మొబైల్స్, కంప్యూటర్‌ల మితిమీరిన వినియోగం.
- పట్టణ ప్రాంతాల్లో ప్రైవేటు పాఠశాలల్లో ర్యాంకులు, గ్రేడింగ్‌ల కోసం పిల్లలపై తీవ్ర అంచనాలు వేయడం.
- కొందరు విద్యార్థులు నిద్రాహారాలకు ప్రాధాన్యమివ్వకుండా రాత్రింబవళ్లు చదవడం.
- ఆహారపుటలవాట్లపై జాగ్రత్తలు తీసుకోకపోవడం.
- పరీక్షలపై విపరీత ఆందోళనకు గురికావడం.

ఇలా అధిగమించొచ్చు

- పిల్లల శక్తిసామర్థ్యాలను అంచనా వేసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిపై ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం చేయాలి. ఇంట్లో టీవీలు కట్టేయాలి. స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లకు దూరంగా ఉంచాలి.
- పాఠశాలలో టైంటేబుల్ ఉన్నట్లే పరీక్షల సమయంలో ఉపాధ్యాయుల సహాయంతో ఇంటి వద్ద చదివే టైంటేబుల్ సిద్ధం చేసుకోవాలి. భోజన, నిద్రసమాయాల ను పాటించాలి. ఏ విషయానికి ఎంత సమయమివ్వాలి, ఏ సమయంలో చదువుకోవాలో కాగితంపై రాసి ఇంట్లో గోడకు అంటించాలి.
- విద్యార్థి కనీసం ఎనిమిది గంటలు నిద్రపోవాలి. ఉదయం 5 గంటలకు లేచి చదువడం మంచిది.
- విషయాన్ని మార్చాలి..ఇష్టమైంది చదవాలి. పరీక్షలకు సన్నద్ధమయ్యే సమయంలో ఓ విషయాన్ని చదువుతున్నప్పుడు గుర్తుండడం లేదనిపిస్తుంది. ఏకాగ్రత కోల్పోతారు. ఆ సమయంలో ఆ చదువును ఆపేసి తనకిష్టమైన విషయాన్ని ఎంచుకొని చదువుకోవాలి.

ఘనంగా సాంస్కృతిక ఉత్సవం

- యువత కళలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి
- నెహ్రూ యువ కేంద్ర సంచాలకులు మనోరంజన్



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌వైకె సహాయకుడు మనోరంజన్



నృత్యం చేస్తున్న యువతి

గణేశ్‌నగర్, జనవరి 6: యువత సాంస్కృతిక కళలతో పాటు అన్ని రంగాలలో రాణిస్తూ సాంస్కృతిక సంప్రదాయాలు పట్ల అవగాహన పెంచుకోవాలని నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో శ్రీలక్ష్మినారాయణ యువసేవా సమితి సహకారంతో కరీంనగర్ లోని కళాభారతిలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా ఎన్‌వైకె సంచాలకులు మనోరంజన్, కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ యువతలో చైతన్యం నింపేందుకు వారిలో ఉన్న కళలను బయటికి తీసుకొచ్చేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగ పడుతాయన్నారు. కరీంనగర్ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. యువత ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఉమ్మడి జిల్ల వ్యాప్తంగా కళాకారులు పాల్గొని ప్రదర్శనలు ఇవ్వడం కళాభారతి సందడిగా మారింది. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌వైకె సహాయకులు బి రవీందర్, జాతీయ యువజన అవార్డ్ గ్రహీతలు కళింగ శేఖర్, ఎ కిర ణ్‌కుమార్, కొండ రవి, రాష్ట్ర జిల్లా యువజన గ్రహీతలు శ్రీనివాస్, బందారపు అజయ్‌కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు నల్ల మంజులత, శోభారాణి, వొడ్నాల రాజు, నిర్వహకులు కాశిపాక రాజేశ్, గుండేటి శ్రీనాధ్, శ్రీనివాస్, దితరుల పాల్గొన్నారు.

వాతావరణ కాలుష్యంతో వ్యాధులు అధికం

- హెల్త్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ కరుణాకర్ రెడ్డి



జ్యోతిప్రజ్వలన చేస్తున్న వీసీ డాక్టర్ కరుణాకర్‌రెడ్డి

సుభాష్‌నగర్, జనవరి 6: వాతావరణ కాలుష్యంతో శ్వాస సంబంధిత వ్యాధులు అధికమవుతున్నాయని, ఇది ఆందోళనకరమని కాళోజి నారాయణ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కరుణాకర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ చెస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వాతావరణ కాలుష్యం వల్ల పెద్ద లేకాకుండా చిన్న పిల్లలు సైతం శ్వాస సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శ్వాస సంబంధిత వ్యాధులు అనేకమున్నప్పటి అందులో టీబీ ఒకటన్నారు. టీబీ వ్యాధిని అదుపుచేయడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. వాతావరణ కాలుష్యం వల్ల ఢిల్లీ లాంటి నగరాల్లో స్వచ్ఛమైన గాలి కూడా కరువైందన్నారు. కాలుష్యాన్ని తగ్గించాడానికి రాష్ట్ర ప్రభుత్వం హరితహారం లాంటి కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇలాంటి సదస్సులు నిర్వహించడం ప్రస్తుత వైద్య విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. కరీంనగర్ చెస్ట్ సొసైటీని, సదస్సు నిర్వాహక కమిటీని ఈ సందర్భంగా అభినందించారు. వైద్యరంగంలో అనేక మార్పులు వచ్చాయన్నారు. గతంలోకంటే ప్రస్తుతం అత్యాధునిక చికిత్సావిధానం అందుబాటులో ఉందన్నారు. విద్యార్థులకు అనేక సౌకర్యాలతోపాటు అవకాశాలు అపారంగా ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని సూచించారు.

ఇలాంటి సదస్సుల ద్వారా సీనియర్ వైద్య నిపుణులు తమ అనుభవాలతోపాటు మారుతున్న చికిత్సావిధానాలను తెలియజేయడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. పాఠ్యపుస్తకాలలో ఉన్న అంశాలను ప్రాక్టీకల్ అనుభవాలను పంచుకుంటే వాటిని తెలుసుకున్న నేటితరం అందులో రాణిస్తారని అన్నారు. ఈ సదస్సులో హైదరాబాద్ ప్రభుత్వ జనరల్, చెస్ట్ హాస్పిటల్ మాజీ సూపరింటెండెంట్లు డాక్టర్ ఓప శర్మ, డాక్టర్ తిప్పన్న, నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ వినయ్ కుమార్‌తోపాటు కమిటీ నిర్వాహకులు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన చెస్ట్ వైద్యులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాల నుంచి పారిపోయిన ఎనిమిది మంది విద్యార్థులు

కరీంనగర్ క్రైం, జనవరి 6 : కరీంనగర్‌లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల నుంచి శనివారం ఉదయం 8 మంది విద్యార్థులు పారిపోయారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఇంటర్ విద్యార్థులు కళాశాల గోడదూకి పారిపోయారు. శనివారం ఉదయమే 8 మంది ఒకే ప్రాంతానికి చెందిన విద్యార్థులు పారిపోయారు. విద్యార్థుల పేరు, వివరాలు వెల్లడించటానికి ప్రిన్సిపల్, తోటి విద్యార్థులు నిరాకరించారు. పారిపోయిన విద్యార్థుల స్వగ్రామాలకు కళాశాల అధ్యాపకులను పంపించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. పారిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులు కొందరితో మాట్లాడామని ప్రిన్సిపాల్ తెలిపారు.

గురుకుల కళాశాల నుంచి ఎనిమిది మంది విద్యార్థులు పారిపోయిన సంఘటనపై గురుకుల కళాశాల వాచ్‌మెన్ శంకర్‌నాయక్‌ను అధికారులు సస్పెన్షన్ చేశారు. ప్రస్తుతం కళాశాలలో ఇంటర్నల్ పరీక్షలు జరుగుతున్నాయి.. కళాశాల నుంచి కొందరు విద్యార్థులు స్పోర్ట్స్‌మీట్‌కు వెళ్లారు.. వారికి పరీక్షలు తరువాత రాసే వెసులుబాటు కల్పించారు.. పారిపోయిన విద్యార్థులు కూడా తమకు కొద్ది రోజుల తరువాత పరీక్షలు నిర్వహించాలని కోరారు.. అందుకు వీలుకాదని ప్రిన్సిపాల్ తెలుపడంతో పారిపోయినట్లు తెలిసింది..

కరీంనగర్

'అల్ఫోర్స్'లో ఘనంగా విజ్ఞాన్ ఎక్స్‌పో 2018

కరీంనగర్ టౌన్, జనవరి 6: వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్ట్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన విజ్ఞాన్ ఎక్స్‌పో 2018 ఆకట్టుకుంది.. అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ ప్రదర్శనలు విద్యార్థులను ఒత్తిడి నుంచి దూరం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రిన్సిపాల్స్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ప్రదర్శనలను తిలకిస్తున్న నరేందర్‌రెడ్డి

సామూహిక మరుగుదొడ్లను వినియోగించుకోవాలి

▸ మేయర్ రవీందర్‌సింగ్ ▸ నగరంలో సామూహిక మరుగుదొడ్లు ప్రారంభం

కరీంనగర్ టౌన్, జనవరి 6: స్వచ్ఛ కరీంనగర్, స్వచ్ఛ భారత్‌లో భాగంగా నగరంలో బహిరంగ మల, మూత్ర విసర్జన నిషేధించినందున నగరంలోని పలుచోట్ల నిర్మించిన సామూహిక మరుగుదొడ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేయర్ రవీందర్‌సింగ్ కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నగరంలోని 30వ డివిజన్ గౌతమీనగర్, 26వ డివిజన్ పరిధిలోని గిద్దెపెరుమాళ్ల స్వామి, మంచినీటి రిజర్వాయర్ సమీపంలో నిర్మించిన సామూహిక మరుగుదొడ్లను కమిషనర్ శశాంకతో కలిసి శనివారం ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రజలు రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన చేయకుండా సామూహిక మరుగుదొడ్లను నిర్మించామన్నారు. వీటితోపాటు మహిళలకు ప్రత్యేకంగా షీ టాయిలెట్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రద్దీగా ఉండే ప్రదేశాల్లో మరిన్ని పబ్లిక్ టాయిలెట్లను నిర్మిస్తామన్నారు. పెట్రోల్ బంకుల్లో కూడా పబ్లిక్ టాయిలెట్లను నిర్మించాలని నోటీసులు జారీ చేశామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన చేస్తే మున్సిపల్‌చట్టం ప్రకారంగా 500 రూపాయల జరిమాన విధిస్తామన్నారు. ఈ నెల 8, 9, 10, 11 తేదీల్లో కేంద్రం నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ బృందాలు కరీంనగర్‌కు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ, ఎల్ రూప్‌సింగ్‌తోపాటు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ గౌతమ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


వర్మీ కంపోస్టు యార్డు ప్రారంభిస్తున్న మేయర్



స్వచ్ఛ సర్వేక్షణ్ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్

● పరిసరాలను శుభ్రంగా ఉంచండి..

స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలో పాల్గొంటున్నందున కేంద్రం నుంచి ప్రత్యేక బృందాలు ఈ నెల 8 నుంచి 11వ తేదీవరకు నగరంలో పారిశుధ్య పనులను పరిశీలిస్తుందని, ఈ సందర్భంగా కరీంనగర్‌కు మంచి ర్యాంకు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు వారి ఇంటితోపాటు గుడి, బడి, మసీదు, మందిరం, రోడ్లు, పరిసరాలను పరిశుభ్రంగా నగర ఉంచాలని మేయర్ కోరారు. శనివారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ముస్లిం మైనార్టీలు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులకు వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. కమిషనర్ శశాంక మాట్లాడుతూ వ్యాపారులు దుకాణాల్లోని చెత్తను బుట్టలో వేసి సహకరించాలని కోరారు. సిటీజన్ బడ్డీ యాప్ ద్వారా సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

● వర్మీ కంపోస్టుయార్డు ప్రారంభం..

నగరంలోని 46వ డివిజన్‌లో కోర్టు రిజర్వాయర్ సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసిన వర్మీకంపోస్టు యార్డును కార్పొరేటర్ రాపర్తి విజయతో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తడి చెత్తను వేసి సేంద్రీయ ఎరువును తయారు చేస్తామని అన్నారు.

వార్తలు



సిద్ధార్థలో థింక్‌రూమ్ డే వేడుకలు

కరీంనగర్ కల్చరల్, జనవరి 6: స్థానిక మంకమ్మతోట, భగత్‌నగర్ సిద్ధార్థ పాఠశాలల్లో శనివారం థింక్ రూమ్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠ్యాంశాలపై విద్యార్థులు వారి అభిప్రాయాలను విభిన్న తరహాలో తల్లిదండ్రులకు వివరించారు. అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ బట్టీవిధానానికి స్వస్తిచెప్పి విద్యార్థుల ఆలోచనలను ప్రోత్సహించేందుకు ఈ విధానంలో ప్రయత్నిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు దాసరి జగత్‌పాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అంతరవర్సిటీల జూడో పోటీలకు ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 6: చండీఘర్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో ఈ నెల 3వ వారంలో జరిగే జాతీయస్థాయి అంతర యూనివర్సిటీ జూడో పోటీలకు మంకమ్మతోట శ్రీచైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థి పొన్నం శివసాయి గౌడ్ ఎంపికయ్యాడు. ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన శాతవాహన యూనివర్సిటీ స్థాయి పోటీలలో ప్రతిభ చాటిన అతడు అంతర యూనివర్సిటీ పోటీలలో పాల్గొనే శాతవాహన యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యాడని కళాశాల ప్రిన్సిపాల్ మల్లారెడ్డి తెలిపారు.

'మ్యాథమెటిక్స్ సెలబ్రేషన్స్-2017' బుక్‌లెట్ ఆవిష్కరణ

కరీంనగర్ టౌన్: జిల్లాలోని చొప్పదండి మండలం రాఘంపేటకు చెందిన నలుమాసు లింగయ్య మెమోరియల్ ట్రస్టు 10వ తరగతి విద్యార్థులు 10 జీపీఏ, 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అన్ని విషయాల్లో విద్యార్థులు పాటించాల్సిన విషయాలను తెలుసుకునేందుకు రూపొందించిన మ్యాథమెటిక్స్ సెలబ్రేషన్స్-2017 బుక్‌లెట్‌ను జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు శనివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. డీఈవో మాట్లాడుతూ అన్ని విషయాలలో విద్యార్థులు పాటించాల్సిన సూచనలు ఒకేచోట చేర్చి అన్ని ప్రభుత్వపాఠశాలకు అందజేయడం అభినందనీయమన్నారు. నలుమాసు లింగయ్య మెమోరియల్ ట్రస్టు ప్రతి సంవత్సరం రాగంపేటలో టాలెంట్ టెస్ట్ నిర్వహించి నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని చెప్పారు. వాటితో పాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ బుక్‌లెట్ అందజేస్తున్నామని నిర్వహకులు నలుమాచు సుదర్శనం, హరిప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి రాజాస్వామి, టీఎస్‌జీహెచ్ఎంఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిఎం.షేక్, లక్ష్మన్‌రావు, జలంధర్ పాల్గొన్నారు.

బస్టాండ్‌లో ఖాళీగా కంట్రోలర్ కుర్చీ..

▸ కంట్రోలర్‌ల నియామకంలో జాప్యం

టవర్‌సర్కిల్,జనవరి5: కరీంనగర్ బస్టాండ్‌లో కొంత కాలంగా కంట్రోలర్‌లు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులకు బస్సుల సమాచారం ఇచ్చేందుకు బస్టాండ్‌లో 24లు గంటలు కంట్రోలర్‌లు షిఫ్టు డ్యూటీలు నిర్వహించాలి. గతంలో బస్టాండ్‌లో 20కిపైగా కంట్రోలర్‌లు విధులు నిర్వహించేవారు. ఆర్టీసీలో ఉద్యోగులకు కొన్ని సంవత్సరాలుగా ప్రమోషన్లు నిలిచిపోవడంతో బస్టాండ్‌లో కంట్రోలర్‌ల సంఖ్యను కొన్ని నెలల క్రితం 12కి తగ్గించారు. అయినా ప్రస్తుతం 12 మంది కంట్రోలర్‌లు లేకపోవడంతో బస్టాండ్‌లో కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ప్రమోషన్‌లకు అర్హులైన ఉద్యోగులు ఉన్నా వారికి ప్రమోషన్‌లు ఇవ్వలేని పరిస్థితి ఆర్టీసీలో నెలకొంది. ఆర్టీసీలో పదోన్నతులు కల్పించక కార్మికులు, ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆర్టీసీలోని కార్మిక సంఘాల నేతలు విమర్శలు కురిపిస్తున్నారు. బస్టాండ్‌లో హైదరాబాద్, నిజామాబాద్; జమ్మికుంట ఫ్లాట్‌ఫాంలపై కంట్రోలర్‌లు విధులు నిర్వహించాల్సి ఉంది. కానీ ప్రస్తుతం హైదరాబాద్ పాయింట్ వద్దే కంట్రోలర్ కన్పిస్తున్నారు. మిగతా రెండు చోట్ల ఖాళీ కుర్చీలు కానవస్తున్నాయి. ఖాళీ కుర్చీవద్దకు కండక్టర్లు వెళుతూ బస్సు అలాటింగ్ టైం రాస్తూ వెళుతున్నారు. బస్టాండ్‌లోని దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు వస్తువులు విక్రయిస్తూ ప్రయాణికుల జేబులు దోచుకుంటున్నారు. దీంతో ప్రయాణికులు ఫిర్యాదు చేయాల్సిన కంట్రోలర్‌లు బస్టాండ్‌లో లేకపోవడంతో ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా బస్టాండ్‌లో కంట్రోలర్‌లను నియమించి ప్రయాణికులకు తగు సమాచారం అందించే చర్యలను ఉన్నతాధికారులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.


బస్టాండ్‌లో ఖాళీగా ఉన్న కంట్రోలర్ కుర్చీ

పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీని నిర్మించాలి..

సుభాష్‌నగర్, జనవరి 6: నగరంలోని ఎన్ఎన్ గార్డెన్‌లో నుంచి గోపాల్‌పూర్ గ్రామ చెరువు వరకు నిర్మించ తలపెట్టిన డ్రైనేజీ పెండింగ్‌లో ఉందని వెంటనే నిర్మించాలని టీమాస్ ఫోరం డిమాండ్ చేసింది. శనివారం టీమాస్ ఫోరం నాయకులు స్థానిక 8, 9 డివిజన్‌ల ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. స్థానికంగా గల ఎన్ఎన్ గార్డెన్ సమీపం నుంచి గోపాల్‌పూర్ చెరువు వరకు డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారన్నారు. ఆ పనులు నేటికి ప్రారంభించలేదన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం సీసీ రోడ్లను తవ్వి ప్యాచ్‌వర్క్ చేపట్టకపోవడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పనులు చేపట్టకపోతే మున్సిపల్ కార్యాలయం ఎదుట రిలే దీక్ష చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్, శ్రీనివాస్, వసీం అహ్మద్, తిరుపతి, రజనికాంత్, నదీం, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

'ద్వంద్వ వైఖరి మానుకోవాలి'

కరీంనగర్ కల్చరల్, జనవరి 6: హిందువులపై ద్వంద్వ వైఖరిని మానుకోవాలని హిందూ జన జాగృతి సమితి ఆధ్వర్యంలో శనివారం డీఆర్‌ఓకు ఓ వినతి పత్రం సమర్పించారు. సంక్రాంతి పండుగ సమయంలో రైల్వేశాఖ ప్లాట్‌ఫారం చార్జిని 10 నుంచి 20 రూపాయల వరకు చేశారని ప్రత్యేక రైళ్ల పేరిట సికింద్రాబాద్ కాచిగూడ నుంచి కాకినాడకు అధిక చార్జీలు ప్రయాణికులపై వేశారని పేర్కొన్నారు. ఇతర మతస్తుల పండుగలకు ప్రభుత్వం వంద కోట్లు ఖర్చు చేస్తుందని హిందువుల పండుగల సమయంలో ప్రభుత్వ సదుపాయాలు (రాయితీలు) కల్పించకపోగా ధరలు పెంచడం వల్ల ఆర్థికంగా నష్టం ఏర్పడిందన్నారు. చార్జీలు పెంచిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సమితి బాధ్యుడు కట్ట సత్యానారాఆయణచారి, భావ్‌సార్ క్షతియ సమాజ్ అధ్యక్షుడు దౌలగర్ సుధాకర్‌రావు, శ్రీరామోజు వెంకటరమణ, తదితరులున్నారు.

30న బీఎస్ఎస్ జిల్లా మహాసభ

సుభాష్‌నగర్, జనవరి 6: బహుజన సంక్షేమ సంఘం జిల్లా మహాసభను ఈ నెల 30న చొప్పదండిలో నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా కో ఆర్డినేటర్ మోదుంపల్లి గంగయ్య, విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కట్ట సత్తయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సభకు బీఎస్ఎస్, బీవీఎస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అంగన్‌వాడీలో ఆటవస్తువుల పంపిణీ

టవర్‌సర్కిల్,జనవరి6: హమ్ స్వచ్ఛంద సంస్థ కార్యనిర్వహక సభ్యులు కొండమీది వేణుగోపాల్ శర్మ పుట్టినరోజును పురస్కరించుకుని శనివారం నగరంలోని హౌసింగ్‌బోర్డ్ కాలనీలోని అంగన్‌వాడీలోని చిన్నారులకు ఆట వస్తువులు ఆందజేశారు. సంస్థ అధ్యక్షుడు ధనపురి సాగర్ మాట్టాడుతూ చిన్నారులకు ఆటవస్తువులు, తెలుగు, ఇంగ్లీష్ అక్షరమాల, సంఖ్యను చూపించే బొమ్మలను ఆందజేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.

'ఇసుక అక్రమ రవాణాపై ఆరోపణలు విడ్డూరం..'

కరీంనగర్ టౌన్, జనవరి 6: పదేళ్ల పాలనలో కోట్లాది రూపాయల ఇసుకను భోంచేసి, రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు గండీకొట్టిన కాంగ్రెస్ నాయకులు ఇసుక అక్రమ రవాణాపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సునీల్‌రావు ఎద్దేవా చేశారు. స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ప్రభు త్వం మైనింగ్ ద్వారా ఇసుక విక్రయాలను చేపట్టడంతో మూడేళ్లలో ప్రభుత్వానికి 1,450 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు. అదే పదేళ్ల కాంగ్రెస్ పాలనలో 300 కోట్ల రూపాయలను కూడా ఇసుక ద్వారా జమచేయలేదన్నారు. ఈ ఆదాయం ఎక్కడికి పో యిందో కాంగ్రెస్‌నాయకులు చెప్పాలని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్‌పై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈవిలేకరుల సమావేశంలో నాయకులు ఉపేందర్, లక్ష్మన్, అనిల్, హరీష్, జయసేనారెడ్డి, మధుసూధన్‌రెడ్డి, వేణు, శివ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సునీల్‌రావు

నగారే కళోత్సవాలు వాయిదా

హుజూరాబాద్ టౌన్, జనవరి 6: హుజూరాబాద్ పట్టణంలో ఈ నెల 10,11,12 తేదీల్లో జరగాల్సిన నగారే నాటి పాట కళోత్సవాలను అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని నగారే కళాబృందం అధ్యక్షుడు చోల్లేటి రాజన్న, ప్రధాన కార్యదర్శి పిట్టల శ్రీనివాస్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళోత్సవాలను మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తామో త్వరలోనే తెలియజేస్తామన్నారు. కళాకారులు, కళాభిమానులు అర్థం చేసుకోవాలని సూచించారు.

మా బడికి రండి

- ఎలాంటి ఫీజులు లేవు...
- విద్యారుల ఆరోగ్యమే మహాభాగ్యం
- శిక్షణతో 30మంది పోలీస్‌కానిస్టేబుళ్ల ఎంపిక

హుజూరాబాద్, జనవరి 6: విద్యతో వ్యాపారం చేసే ఈ రోజుల్లో నిస్వార్థంగా మీ ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఎంతో మంది అనారోగ్యానికి గురికాకుండా యోగాసనాలు చేయిస్తున్నాడు. మా బడికి రండి ఎలాంటి ఫీజులు లేవు అంటూ హైస్కూల్ మైదానంలో అందరిని పలకరిస్తూ వ్యాయామాలు చేపిస్తున్నాడు. వృత్తి ఫిజికల్ డైరెక్టర్ ప్రవృత్తి మాత్రం పలువురికి సేవలు చేస్తూ మన్ననలు పొందుతున్నాడు రాజిరెడ్డి..

హుజూరాబాద్ పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన కొన్ని రాజిరెడ్డి. వృత్తిరీత్యా వ్యాయామ ఉపాధ్యాయుడు భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్నాడు. పదిహేను సంవత్సరాలుగా హుజూరాబాద్ హైస్కూల్ గ్రౌండ్‌లో ఉదయం వాకింగ్ చేస్తాడు. ఎనిమిది సంవత్సరాల క్రితం తను నేర్చుకున్న యోగాసనాలను ఇతరులకు నేర్పుతున్నాడు. ప్రతిరోజు ఇతని వద్ద యాభైకి పైన మంది చిన్నాపెద్ద తేడా లేకుండా యోగసనాలు వేస్తుంటారు. దీనికి తోడు వ్యాయామాలు కూడా నేర్పిస్తుంటాడు. ఉదయం ఐదుగంట నుంచి ఆరు గంటలకు వరకు ఈ యోగాసనాలు చేయిస్తుంటాడు.

చాలా మంది ఇతనిని ఆదర్శంగా తీసుకొని అతని వద్దకు వెళ్లి వ్యాయామం చేస్తుంటారు. చాలా మంది యువకులకు రన్నింగ్, జంపింగ్, షార్ట్‌పుట్ నేర్పిస్తాడు. ఇప్పటి వరకు అతని వద్ద నేర్చుకున్న వారు ముప్పై మంది వరకు కానిస్టేబుల్, ఆర్మీకి ఎంపికయ్యారు. మరో ముగ్గురు ఎస్‌ఐలుగా సెలెక్ట్ అయ్యారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యాధులున్న వారు ఇతని వద్దకు వచ్చి యోగాసనాలు నేర్చుకుంటున్నారు. ఈయనను చూసి చాలా మంది ఆదర్శంగా తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు.



హైస్కూల్ గ్రౌండ్‌లో యోగాసనాలు నేర్పుతున్న రాజిరెడ్డి

ఆరోగ్యంతోనే కోట్ల ఆస్తి



మనం తినే ఆహారం కలుషితం అవుతున్నందున శరీరానికి వ్యాయామం అవసరం. ఆరోగ్యం బాగుంటే కోట్ల ఆస్తితో సమానం. నాకు వచ్చిన కళను పదిమందికి నేర్పిస్తున్నాను. చాలామంది తన వద్ద నేర్చుకున్నవారికి కొన్ని వ్యాధులు తక్కువయ్యాయి. యువకులకు శిక్షణ ఇవ్వడంతో చాలామంది ఆర్మీ, కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు.

- కొన్ని రాజిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్

వ్యాయామంతో ఆరోగ్యంగా ఉన్నా



రాజిరెడ్డి హైస్కూల్ గ్రౌండ్‌లో వ్యాయామం చేయించడం వల్ల తనతో పాటు చాలా మంది ఆరోగ్యంగా ఉన్నారు. హైస్కూల్ గ్రౌండ్‌లో రాజిరెడ్డికి కనబడితే లాక్కెళ్లి మరి వ్యాయామాలు చేపిస్తాడు. దీనికి తోడు యోగసనాలు కూడా నేర్పిస్తుంటాడు. చాలా మంది అతనిని ఆదర్శంగా తీసుకొని వ్యాయామాలు చేస్తున్నారు.

- బండ శ్రీనివాస్, హుజూరాబాద్

ఆత్మహత్య చేసుకున్న రైతుల వివరాల సేకరణ

హుజూరాబాద్ రూరల్, జనవరి 6: రాష్ట్ర జేఏసీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతుల వివరాలను శనివారం హుజూరాబాద్ మండల జేఏసీ చైర్మన్ ఆవునూరి సమ్మయ్య, జిల్లా కో-కన్వీనర్ వంగల హన్మంతగౌడ్, మండల కో-కన్వీనర్ మహేందర్‌రావులు ఆత్మహత్య చేసుకున్న రైతుల వివరాలను సేకరించారు. మండలంలోని వెంకట్రావ్‌పల్లి గ్రామానికి చెందిన మహేష్ సంపత్ అప్పుల బాధతో విషగుళికలు మింగి మృతిచెందగా, తోకలపల్లి గ్రామానికి చెందిన తోకల కొండాల్‌రెడ్డి అప్పులబాధతో మృతి చెందగా, అలాగే బొత్తలపల్లి గ్రామానికి చెందిన రూపిరెడ్డి ప్రదీప్‌రెడ్డి అప్పులబాధతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి పూర్తి వివరాలను సేకరించారు. అనంతరం మండల జేఏసీ చైర్మన్ ఆవునూరి సమ్మయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత మండలంలో ముగ్గురు రైతులు మృతిచెందారు. రైతుల ఆత్మహత్యలు లేని రాష్ట్రం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కోరుతున్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాల నుంచి సేకరించిన వివరాల నివేదికను రాష్ట్ర జేఏసీకి పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితుల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



వివరాలు సేకరిస్తున్న జేఏసీ నాయకులు

పిల్లలను అనాథలుగా మార్చొద్దు

- మంత్రి ఈటల రాజేందర్ సతీమణి జమున



సమావేశంలో మాట్లాడుతున్న ఈటల జమున, హాజరైన బాల వికాస సభ్యులు

జమ్మికుంట, జనవరి 6: క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడి పిల్లలను అనాథలుగా మార్చవద్దని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ సతీమణి జమున అన్నారు. శనివారం బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పత్తి మార్కెట్ ఆవరణలో అనాథ పిల్లల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జమున మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలను చిన్నభిన్నం చేసుకోవద్దన్నారు. ఫలితంగా పిల్లలు తల్లిదండ్రులు లేని అనాథలుగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న అనాథ పిల్లలను చేరదీసి, అక్కున చేర్చుకోవడంతో పాటు వారి ఆలానపాలన చూసుకుంటూ తల్లిదండ్రుల పాత్ర పోషిస్తున్న బాల వికాస కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పింగిలి రమేష్, వైస్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్లు చందా రాజు, శీలం శ్రీనివాస్, పొనగంటి విజయలక్ష్మి, కల్వల దీప్తితో పాటు రాజేంద్రప్రసాద్, హైకోర్టు న్యాయవాది బుచ్చిరెడ్డి, బాల వికాస ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై విద్యార్థుల ర్యాలీ

హుజూరాబాద్ టౌన్, జనవరి 6: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్-2018ను విజయవంతం చేయాలని కోరుతూ నగరపంచాయతీ ఆధ్వర్యంలో హుజూరాబాద్‌లోని పలు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక హైస్కూల్ క్రీడా మైదానంలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఈనెల 26న బహుమతులు అందిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, వైస్ చైర్‌పర్సన్ తాళ్లపల్లి రజిత-శ్రీనివాస్, కమిషనర్ వెల్దండి సమ్మయ్య, కౌన్సిలర్లు, నాయకులు, పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

శబరిమలై తరలిన అయ్యప్పస్వాములు



ఇరుమడితో శబరిమలైకి బయల్దేరిన అయ్యప్పస్వాములు

సైదాపూర్, జనవరి 6: మండల కేంద్రంతో పాటు దుద్దెనపల్లి గ్రామానికి చెందిన అయ్యప్పస్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమలైకి తరలివెళ్లారు. శనివారం అయ్యప్పస్వాములు నిష్ఠతో తమ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించి గురుస్వాములచే ఇరుముడిని కట్టించుకొని ఇరుముడిని తలపై పెట్టుకొని శరణుఘోషతో బయల్దేరారు.

విజ్ఞానయాత్రకు ఆదర్శ పాఠశాల విద్యార్థులు

వీణవంక, జనవరి 6: మండలంలోని ఘన్ముక్ల గ్రామంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులు శనివారం విద్య విజ్ఞానయాత్రలో భాగంగా వరంగల్ జిల్లాలోని పలు ప్రదేశాలను సందర్శించారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఒక రోజుల పర్యటనలో భాగంగా ప్రాంతీయ సైన్స్ కేంద్రం, వనవిజ్ఞాన కేంద్రం, వెయ్యి స్తంభాల దేవాలయం, కాకతీయ శిల్పాకళానైపుణ్యం, చారిత్రక కట్టడాలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు హఫీజోద్దిన్, శ్రీదేవి, కేసయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఈటల జనసేన ఆవిర్భావ వేడుకలు

జమ్మికుంట రూరల్, జనవరి 6: పట్టణ పరిధిలోని శ్రీసత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలలో ఈటల జనసేన 7వ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సమక్షంలో కేక్‌కట్ చేసి, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

వార్తలు

ఎమ్మార్పీఎస్ నాయకుల వినూత్న నిరసన



చేతికి తాళ్లు కట్టుకోని నిరసన తెలుపుతున్న నాయకులు

జమ్మికుంట రూరల్, జనవరి 6: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అక్రమ అరెస్ట్‌కు నిరసనగా హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి బోయిని సమ్మయ్య ఆధ్వర్యంలో శనివారం వినూత్న నిరసన తెలిపారు. స్థానిక మోత్కులగూడెం (అంబేద్కర్) చౌరస్తా నుంచి కాలినడకన మూతికి నల్ల గుడ్డలు కట్టుకొని గాంధీ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అక్కడ చేతులు, కాళ్లకు తాళ్లు కట్టుకోని నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జీడి వెంకటస్వామి, రాచపల్లి స్వామి, రాజశేఖర్, అంకూస్, సారంగపాణి, రాజ్‌కుమార్, సతీష్, కిరణ్, అకాష్, సంజీవ్, ప్రశాంత్, నవీన్, హరీష్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

హుజూరాబాద్ రూరల్, జనవరి 6: మండలంలోని ఇప్పలనర్సింగాపూర్ గ్రామంలో శనివారం ఝాన్సీరాణి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హన్మకొండలోని లక్ష్మీనరసింహ ఆసుపత్రి వారు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విక్రమ్‌రెడ్డి, డాక్టర్లు సంధ్యారాణి, సునీతారాణి, గైనకిల్, డాక్టర్ నిఖత్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు విజయలక్ష్మి పాల్గొన్నారు.

రైస్‌మిల్లుపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

హుజూరాబాద్, జనవరి 6: హుజూరాబాద్ మండలంలోని బోర్నపల్లి శివారులోని వరుణ్ ఇండస్ట్రీస్‌లో శనివారం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ బాలస్వామి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కస్టమ్ మిల్లింగ్ కింద ఇచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీవో శివప్రసాద్, సివిల్ సప్లయ్ డీటీ నవాజ్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో లారీ డ్రైవర్‌కు జైలు శిక్ష

హుజూరాబాద్, జనవరి 6: ఈ నెల 5వ తేదీన మద్యం తాగి లారీ నడుపుతూ డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ పక్కల తిరుపతికి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ రాధిక వారం రోజుల జైలు శిక్ష విధించినట్లు శనివారం టౌన్ సీఐ వీవీ రమణామూర్తి తెలిపారు.

నియామకం

జమ్మికుంట, జనవరి 6: బహుజన సమాజ్ పార్టీ హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కోశాధికారిగా జన్ను రమేష్‌ను నియమిస్తూ జిల్లా ప్రధానకార్యదర్శి వేల్పుల మల్లేష్ శనివారం తెలిపారు.

'మార్గదర్శి స్వామి వివేకానంద' పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్ టౌన్, జనవరి 6: నగరంలోని సప్తగిరికాలనీ మాచర్ల గార్డెన్స్‌లో ఈనెల 9న నిర్వహించనున్న మార్గదర్శి స్వామి వివేకానంద కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో శనివారం సభాధ్యక్షుడు మానేరు విద్యాసంస్థల అధినేత కె.అనంతరెడ్డి, బీజేపీ నాయకులు కన్నెబోయిన ఓదెలు, శంకర్, తాళ్లపల్లి హరికుమార్‌గౌడ్, గడ్డం ప్రశాంత్‌రెడ్డి, పి.సుజాత పోస్టర్‌ను ఆవిష్కరించారు.


పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

వార్తలు

నేడు నగరంలో పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేత

గణేశ్‌నగర్, జనవరి 6: విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నగరంలో పలు చోట్ల విద్యుత్ సరఫరాల నిలిపి వేస్తున్నట్లు శనివారం కరీంనగర్ టౌన్ ఏడీ అశోక్ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ ఐబీ ఏరియా, సీవీఆర్‌ఎన్ రోడ్, సెవెన్ హిల్స్, ఐబీ చౌరస్తా, పద్మనాయక, సర్కస్ గ్రౌండ్, మానేరు హోటల్, గీతాభవన్, మంకమ్మతోట, ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించండి

కరీంనగర్ క్రైం, జనవరి 6: మానేరు జలాశయం పరిసర ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలు దృష్టికి వచ్చినట్లయితే లేక్ పోలీసులకు సమాచారం అందించాలని లేక్ ఠాణా ఎస్‌ఐ రవి ఒక ప్రకటనలో కోరారు. సమాచారం అందించే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. లేక్‌పోలీసు 9490617912కు సమాచారం అందించాలని కోరారు.

26వ డివిజన్‌లో చెత్త బుట్టల పంపిణీ

కరీంనగర్ టౌన్, జనవరి 6: నగరంలోని 26వ డివిజన్ కోతిరాంపూర్, సరస్వతినగర్‌లో డివిజన్ కార్పొరేటర్ ఎల్ రూప్‌సింగ్ శనివారం చెత్త బుట్టలను పంపిణీ చేశారు. తడి, పొడి చెత్తను వేరుచేసి నగరపాలక సంస్థ రిక్షా, ఆటో, ట్రాక్టర్ కార్మికులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఓంకారం రఘురాం, వాసం రవి, ఆర్‌పీలు సునీత, రమ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

34వ డివిజన్‌లో పారిశుధ్య కార్మికులను పెంచాలి

కరీంనగర్ టౌన్, జనవరి 6: నగరంలోని 34వ డివిజన్ పరిధిలోని సప్తగిరికాలనీ, మంకమ్మతోటలో పారిశుధ్య, రిక్షా కార్మికుల సంఖ్యను పెంచాలని ఆ డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు దిండిగాల మహేశ్ కోరారు. ఆయన శనివారం మున్సిపల్ కమిషనర్ కె.శశాంకకు వినతిపత్రం సమర్పించారు. డివిజన్‌లో కార్మికులు, రిక్షాల సంఖ్య తక్కువగా ఉన్నందున పారిశుధ్య పనులు సరిగా జరుగడం లేదని పేర్కొన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

బెదిరింపుల కేసు నమోదు

కరీంనగర్ క్రైం, జనవరి 6: కరీంనగర్ కోర్టు ఆవరణలో డిసెంబర్ 22న తన భర్త పల్లవేని సంపత్, ఆడపడుచు గండు లత కేసు విరమించుకోవాలని లేదంటే చంపుతామని బెదిరించినట్లు పల్లవేని రమాదేవి ఫిర్యాదు మేరకు రెండో ఠాణా పోలీసులు ఇద్దరిపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు. అదనపు వరకట్న వేధింపులకు సంబంధించిన కోర్టు వాయిదాకు హాజరైన సందర్భంలో తనను బెదిరించినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

యజమానులు కిరాయిదారుల వివరాలు తెలుసుకోవాలి

- కరీంనగర్ పోలీసు కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి
- విద్యానగర్, శ్రీరాంనగర్‌లలో కార్డెన్‌సెర్చ్, 37 వాహనాలు సీజ్
- నేనుసైతంలో సీసీ కెమెరా ఏర్పాటుకు స్థానికుల విరాళం

కరీంనగర్ క్రైం, జనవరి 6 : అసాంఘిక, అక్రమ కార్యకలాపాల నియంత్రణకు యజమానులు కిరాయిదారుల వివరాలను తెలుసుకోవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి అన్నారు. కిరాయిదారుల వివరాలకు సంబంధించిన దరఖాస్తుఫారాలు కమిషనరేట్ వ్యాప్తంగా అన్ని పోలీస్‌ఠాణాలలో ఉన్నాయని నిమిషాల వ్యవధిలో పోలీసు శాఖ ఉచితంగా అందిస్తుందన్నారు. శనివారం కరీంనగర్‌లోని విద్యానగర్‌లో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం 5 గంటలనుంచి 8 గంటల వరకు ప్రతి అనుమానిత ప్రదేశం, ఇళ్లలో సోదాలు నిర్వహించారు. అనంతరం పోలీసు కమిషనర్ కాలనీవాసుల తో మాట్లాడారు. కరీంనగర్‌లో ఒక ఇంట్లో కిరాయికి ఉండి గతంలో చొప్పదండిలో బ్యాంకు దోపిడీకి పాల్పడిన ఉగ్రవాదుల సంఘటనను ఈ సందర్భంగా ఉదహరించారు. పలు ప్రాంతాల్లో వ్యభిచారం కొనసాగుతున్న సంఘటనలు కూడా వెలుగు చూస్తున్నాయన్నారు. కమిషనరేట్‌లోని ప్రజలు సురక్షితంగా ఉండేందుకు పోలీసులు తీసుకుంటున్న ముందస్తు చర్యలకు తమవంతు సహకారం అందజేయాలని కోరారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేస్తూ రేయింబవళ్ల కదలికలను పర్యవేక్షిస్తున్నామన్నారు. నేరుగా పోలీస్ ఠాణాలకు రాకుండా అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సమాచారం అందించేందుకు హాక్‌ఐ యాప్‌ను అందుబాటులోకి తీసుకవచ్చామన్నారు. స్మార్ట్ ఫోన్ కలిగి ఉన్న ప్రతి పౌరుడు హాక్ ఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. సరైన ధృవపత్రాలు లేని 35 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



కాలనీవాసులనుద్దేశించి మాట్లాడుతున్న సీపీ వీబీ కమలాసన్‌రెడ్డి

● **28 సీసీకెమెరాల ఏర్పాటు..**

నేను సైతం కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లోని విద్యానగర్, శ్రీరాంనగర్ కాలనీల్లో 28సీసీ కెమెరాల ఏర్పాటుతో సీసీ కెమెరాల కోసం 55 వేల రూపాయల విరాళాలను కాలనీవాసులు ప్రకటించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కాలనీవాసులు శ్రీకాంత్, మదన్‌మోహన్, కనుకయ్య, గోవిందరావు, సత్యనారాయణ, శంకర్‌రెడ్డి, రాంరెడ్డి, డాక్టర్ రాంరెడ్డి, శ్రీనివాస్, ధర్మారెడ్డి, ప్రభాకర్, శివప్రసాద్‌లను పోలీస్‌కమిషనర్ అభినందించారు. 10 రోజుల వ్యవధిలో సీసీకెమెరాలను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పి వెంకటరమణ, సీఐ తుల శ్రీనివాసరావు, టి మహేశ్ గౌడ్, జి విజయ్‌కుమార్, బి రవి, ఆర్‌ఐ మల్లేశంలతో పాటు వివిధ విభాగాలకు చెందిన 200 మంది పోలీసులు పాల్గొన్నారు.


పోలీసులు సీజ్ చేసిన వాహనాలు

'ప్రతి గ్రామాన్ని సంపూర్ణంగా అభివృద్ధిచేస్తా'

కరీంనగర్ రూరల్, జనవరి 6: నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామాన్ని 2019 కల్లా సంపూర్ణంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. శనివారం కరీంనగర్ మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఈజీఎస్ పనులపై సర్పంచ్, ఎంపీటీసీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అభివృద్ధి పనుల తీరును సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ 2009 వరకు పాలించిన నాయకులు కనీసం గ్రామాలకు వెళ్లేందుకు రహదారులను నిర్మించలేదన్నారు. 2009 తరువాత నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అనుసంధానం రహదారులను పూర్తిస్థాయిలో నిర్మించామన్నారు. చామనపల్లి, చెర్లబూత్కూర్ మీదుగా ఇరుకుల్ల వరకు గ్రామాలను అనుసంధానం చేయడానికి డబుల్ రోడ్డు నిర్మాణానికి 11 కోట్ల 20 లక్షల ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించామన్నారు. గ్రామానికి 30 లక్షల రూపాయలను ఈజీఎస్ నిధుల ద్వారా కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాసాల రమేశ్, జడ్పీటీసీ ఎడ్ల శ్రీనివాస్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి జమీలోద్దీన్, వైస్ ఎంపీపీ నిమ్మల అంజయ్య, ఏఎంసీ వైస్ ఛైర్మన్ రాజేశ్వర్‌రావు, అధికారులు డీఈ దేవేందర్, ఏఈ ప్రవీణ్, ఎంపీడీఓ దేవేందర్‌రాజు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

అక్రమ కట్టడాల తొలగింపు..

కొత్తపల్లి, జనవరి 6: మండలంలోని చింతకుంట గ్రామ పరిధిలో గల శాంతినగర్‌లో సర్వే నెంబర్ 439 ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన ఇళ్లను బెస్‌మీట్లను రెవెన్యూ అధికారులు శనివారం కూల్చివేశారు. స్థానిక నాయకుల ప్రోత్సాహంతో అక్రమార్కులు రెండున్నర ఎకరాల స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. ఈ విషయంపై గ్రామస్థులు ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం తహసీల్దార్ పి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు దాడులు చేసి అక్రమంగా నిర్మించిన 40 ఇళ్ల బెస్‌మీట్‌లను అలాగే కమాన్ పరిధిలో గల గుట్ట వద్ద అక్రమంగా నిర్మించిన 15 ఇళ్లను తొలగించారు. రెవెన్యూ అధికారులు వస్తున్నారనే సమాచారంతో స్థానికులు అక్కడికి చేరుకుని కూల్చివేతను అడ్డుకున్నారు. అధికారులతో వాగ్వాదానికి దిగారు.

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు. ఐదుగురు పట్టా సర్టిఫికెట్లు చూపించారని వీటిపై విచారణ జరిపి అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు.


అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

కరీంనగర్ టౌన్, జనవరి 6: ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దంతవైద్యుడు డాక్టర్ ఎల్.రాజభాస్కర్‌రెడ్డి అన్నారు. స్థానిక బోయవాడ శ్రీచైతన్య స్కూల్‌లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా హెల్త్ ఈజ్ వెల్త్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీనివాస్‌కు రాష్ట్ర స్థాయి తెలంగాణ గురుబ్రహ్మ అవార్డు

గణేశ్‌నగర్, జనవరి 6: మథర్‌థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ విశాఖపట్నం వారు అందించే గురుబ్రహ్మ అవార్డుకు కరీంనగర్ ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల లెక్చరర్ వద్దూరి శ్రీనివాస్ ఎంపికైనట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 15 మంది ఎంపికకాగా అందులో జిల్లాకు చెందిన శ్రీనివాస్ ఎంపిక కావడం అభినందనీయమం.

మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

» జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవీందర్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, జనవరి 6: రాష్ట్ర ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ ఈనెల 8న ఏర్పాటు చేయనున్న సభను విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి టీఆర్‌ఎస్, అనుబంధ సంఘాల నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు టీఆర్‌ఎస్‌వీ, ముఖ్యనాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలోనే మొదటగా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఏర్పాటు చేయనున్న ఐటీ టవర్ నిర్మాణ పనులను మంత్రి కేటీఆర్ సోమవారం ఉదయం 10.30 గంటలకు ఉజ్వల పార్కు సమీపంలో ప్రారంభిస్తారని చెప్పారు. ఈ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని రవీందర్‌రెడ్డి కోరారు. ఈ సమావేశంలో డీసీసీ సభ్యుడు భూక్యా తిరుపతినాయక్, టీఆర్‌ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్లు పొన్నం అనిల్ గౌడ్, ద్యావ మధుసూదన్‌రెడ్డి, కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎండి.ఫహద్, నాయకులు నోముల మహేందర్‌రెడ్డి, రాజు, ఆంజనేయులు, బండ వేణుయాదవ్, సాయి, మణిదీప్, శ్రావన్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడి అభిమానులు తరలిరావాలి

తిమ్మాపూర్, జనవరి 6: ఈనెల 9న కరీంనగర్‌లోని మాచెర్ల గార్డెన్స్‌లో జరగబోయే కార్యక్రమానికి వివేకానందుడి అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఉత్సవ సమితి జిల్లా మెంబర్ కళ్లెపల్లి అశోక్ కోరారు. ఎల్ఎండీ కాలనీలోని దళితమోర్చా మండల అధ్యక్షుడు కిన్నెర అనిల్ ఆధ్వర్యంలో వివేకానందుడి జయంతి ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో వివేకానందుని సమితి నాయకులు ఎం హరికృష్ణగౌడ్, టి రాజుయాదవ్, సుగుర్తి జగదీశ్వరాచారి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయం

ఏఐసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రసాద్

మానకొండూర్, జనవరి 06: 2019లో ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ఏఐసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సరిల్ల ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ముంజంపల్లిలో గల కేఎస్సార్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం ఎల్‌డీయంఆర్‌సీ నియోజకవర్గంలోని బూత్‌స్థాయి కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని 31 ఎస్సీ నియోజకవర్గాల్లో 25 స్థానాలు కాంగ్రెస్ గెలుస్తుందని, అందులో మానకొండూర్ కూడా ఉంటుందని అభిప్రాయపడ్డారు. బూత్‌స్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేయాలని సూచించారు. హామీలను నెరవేర్చడంలో కేసీఆర్ విఫలమయ్యారన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా ప్రభుత్వ డ్రామా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పనులతోనే మిగులు విద్యుత్ తయారవుతోందని తెలిపారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్, ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ విజయానికి కృషిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీకీ కార్యకర్తలే పట్టుకొమ్మలని ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఇస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా ఆగడాలు మితిమీరిపోతున్నాయని, పాలకుల అండదండలతో ఇసుకాసురులు సామాన్యుల ప్రాణాలను తీస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం, మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కవ్వంపల్లి సత్యనారాయణ, ప్యాట రమేశ్, వేణుగోపాల్, కల్పన, రత్నాకర్ పలు మడలాల అధ్యక్షులు యాళ్ల వెంకట్‌రెడ్డి, చౌడమల్ల వీరస్వామి, దన్నమనేని నర్సింరావు, గంప వెంకన్న వివిద గ్రామాల బూత్‌స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సరిల్ల ప్రసాద్

అట్రాసిటీ కేసుపై ఏసీపీ విచారణ

చిగురుమామిడి, జనవరి 6: మండలంలోని సుందరగిరికి చెందిన పత్తెం రమేష్, రాజయ్య స్థానిక ఎంపీపీ తాడూరి కిష్టయ్యను కులం పేరుతో దూషించిన సంఘటనపై కరీంనగర్‌రూరల్ ఏసీపీ ఉషా విశ్వనాథ్ గ్రామం లో శనివారం విచారణ చేపట్టారు. సంఘటనకు సంబంధించిన సాక్షులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముక్కోటి ఏకాదశి రోజు పోలీసు కానిస్టేబుల్‌పై జరిగిన దాడికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏసీపీ మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాల నియంత్రణ చేసుకోవచ్చన్నారు. మండలంలోని సుందరగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం కరీంనగర్ రూరల్ ఏసీపీ ఉషా విశ్వనాద్ ప్రత్యేక పూజలు చేశారు.

మొక్కజొన్న సాగుపై రైతుల ఆసక్తి

శంకరపట్నం, జనవరి 6: ఆరుతడి పంట అయిన మొక్కసాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. మండలంలోని కన్నాపూర్, కేశవపట్నం, మెట్‌పల్లి, కాచాపూర్, కరీంపేట, ఇప్పపల్లి, ధర్మారం తదితర గ్రామాల్లోని రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకొని మొక్కజొన్నను సాగు చేస్తున్నారు. మొక్కజొన్న సాగుకు తక్కువ పెట్టుబడి అవుతుంది. ఎకరానికి ఇరవై నుంచి ముప్పై క్వింటాళ్ల వరకు దిగుబడి రావడమే కాకుండా మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని రైతులు అంటున్నారు. నీటి ఎద్దడిని తట్టుకు నే శక్తి ఉండటంతో సుమారు రెండు వేలకు ఎకరాలకు పైగా రైతులు మొక్కజొన్నను సాగు చేశారు. గ్రామాల్లో కోతులు, ఎలుగుబంట్ల బెడద అధికంగా ఉండడంతో చేను కంకి దశకు వచ్చేటప్పుడు రాత్రివేళల్లో కాపలా ఉండడానికి ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు చెబుతున్నారు.


కేశవపట్నంలో సాగు చేసిన మొక్కజొన్న

● నీటి ఎద్దడిని తట్టుకుంటుంది..

- శ్రీనివాస్‌రెడ్డి, రైతు, కన్నాపూర్



నీటి ఎద్దడి తట్టుకునే శక్తి మొక్కజొన్నకు ఉంది. పెట్టుబడి కూడా తక్కువ కావడంతో ఐదెకరాలు సాగు చేశా. మంచి దిగుబడి కూడా వస్తుండడంతో కొందరు రైతులం సమష్టిగా నిర్ణయించుకొని గ్రామంలో వంద ఎకరాలకుపైగా మొక్కజొన్న సాగు చేశాం. ముందుగానే గుర్తించి తెగుళ్లు రాకుండా శ్రద్ధ తీసుకుంటున్నాం.

చివరి భూములకు నీరందేలా చూడాలి


ఎస్సారెస్పీ ఉపకాలువలో ప్రవహిస్తున్న నీరు

శంకరపట్నం, జనవరి 6: అధికార యంత్రాంగం ఆయకట్టు చివరి భూముల వరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని మొలంగూర్, కొత్తగట్టు ఎంపీటీసీ సభ్యుడు వావిలాల రాజు, ఉప్పుగళ్ల మల్లారెడ్డి కోరారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎస్సారెస్పీ ఉపకాలువల ద్వారా నీరు కన్నాపూర్, కాచాపూర్, గద్దపాక గ్రామాల చివరి భూములకు సరఫరా కావడంలేదని తెలిపారు. కాలువలు ఎత్తుపల్లాలుగా ఉండడంతో సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

నీటి సరాఫరాకు ప్రత్యేక చర్యలు..

- కవిత, ఎస్సారెస్పీ డీఈ, తాడికల్

ఉపకాలువల ద్వారా నీరు సరఫరా చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాం. నీటి చౌర్యానికి పాల్పడం, కాలువలకు గండ్లు పెడితే శాఖాపరంగా చర్యలు తీసుకుంటాం. ఇందుకు రైతులు సహకరించాలి.

విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి

రాష్ట్ర పరిశీలకు ఎమ్. ఉమామహేశ్వర్

చిగురుమామిడి, జనవరి 6: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర పరిశీలకుడు ఎం ఉమామహేశ్వర్ సూచించారు. శనివారం మండలంలోని నవాబుపేట, ములుకనూర్ ఉన్నత పాఠశాల, మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలను ఆయన సందర్శించారు. జిల్లా మానిటరింగ్ సభ్యుడు ఏనుగు ప్రభాకర్‌రావు మాట్లాడుతూ పాఠశాలలలో అమలవుతున్న త్రిఆర్స్ ప్రొగ్రాం, సీసీ గ్రేడింగ్, స్కూల్ బ్యాగ్‌లకు సంబంధించిన వివరాలను నమోదు చేసుకున్నారు. విద్యార్థుల్లో సామర్థ్యాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు పద్మ, రఘుపతిరెడ్డి, ప్రత్యేక అధికారి సుమతి, సీఆర్పీలు బెజ్జంకి ఆంజనేయులు, శ్రీమూర్తి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న పరిశీలక బృందం

ప్రతీ విద్యార్థి ఐదు మొక్కలు నాటాలి

అసిస్టెంట్ కలెక్టర్ ప్రావీణ్య

తిమ్మాపూర్, జనవరి 6: హరితహారంలో భాగంగా ప్రతీ విద్యార్థి ఐదు మొక్కల చొప్పున నాటాలని అసిస్టెంట్ కలెక్టర్ ప్రావీణ్య కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో చనిపోయిన మొక్కల స్థానంలో శనివారం అసిస్టెంట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కొత్త మొక్కలను నాటారు. మండలంలోని నల్లగొండ, నుస్తులాపూర్, ఎల్ఎండీ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో, అల్గునూర్ గ్రామంలోని స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటిన అనంతరం పశువులు తినకుండా చూడాలని, పరిసరాలలో చెత్త, చెదారం పడవేయవద్దని, ప్లాస్టిక్ వాడొద్దని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు లక్ష్య సాధన కోసం కష్టపడితే అనుకున్నది సాధిస్తారని, పదో తరగతి నుంచే ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళికతో, క్రమశిక్షణతో కష్టపాలని, నూతనంగా ఆలోచించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పవన్‌కుమార్, ఏపీవో రాధ, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ ప్రావీణ్య

శ్రీచైతన్యలో స్వాగతోత్సవాలు

తిమ్మాపూర్, జనవరి 6: స్థానిక శ్రీచైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్ విభాగాలు వేర్వేరుగా ఏర్పాటు చేసిన క్వాంటం-2018, గ్రైరేషన్-2018 కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా స్వాగతోత్సవాలను నిర్వహించారు. ఉత్సవాలను చైతన్య కళాశాల చైర్మన్ ముద్దసాని లక్ష్మారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఘంట వెంకటేశ్వర్లు, విభాగాధిపతులు సీతారం, శశికాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తం...

తహసీల్దార్‌కు ఫిర్యాదు

శంకరపట్నం, జనవరి 6: మండలంలోని కన్నాపూర్‌కు చెందిన దళితుడు దేవనూరి రాజయ్య కుటుంబ సభ్యులు శనివారం స్థానిక తహసీల్దార్ రాజేశ్వరికి ఫిర్యాదు చేశారు. వంశపరంగా తన తండ్రి నుంచి వచ్చిన ప్రభుత్వ భూమిలో శ్మశాన వాటిక నిర్మించడానికి సర్పంచ్ భర్త ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఆ భూమి తన కుటుంబ సభ్యులకు చెందేలా చర్యలు చేపట్టాలని కోరారు. తనకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

శంకరపట్నం, జనవరి 6: మండలంలోని మొలంగూర్, కేశవపట్నం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుమారస్వామి, మత్స్యగిరి కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ నాయకుడు కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం పరామర్శించారు. ఆముదాలపల్లిలో మృతిచెందిన వారి కు టుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఊకంటి మధుకర్, మహేష్, శ్రీహరి తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ సమాది వద్ద పూజలు

చిగురుమామిడి, జనవరి 6: పుట్టిన రోజు సందర్భంగా బీఎస్పీ మండల అధ్యక్షులు బోయిని బాబు శనివారం మహారాష్ట్రలోని దాదర్‌లో గల చైత్యభూమి మెమోరియల్‌లో ఉన్న అంబేద్కర్ సమాధి వద్ద ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు.

మలేషియాలో వేగురుపల్లి వాసి మృతి

మానకొండూర్, జనవరి 06: మలేషియా వెళ్లి ఏజెంట్ మోసం చేయడంతో చేసిన అప్పులు తీర్చడానికి 13 ఏళ్లు అక్కడే కూలీ పని చేసిన ఓ వలస కూలీ గుండెపోటుతో మృతి చెందిన ఘటన మండలంలోని వేగురుపల్లిలో చోటు చేసుకుంది. మండలంలోని వేగురుపల్లి గ్రామానికి చెందిన కనుకుంట్ల లింగయ్య బతుకు దెరువు కోసం రూ. 2.30 లక్షలను అప్పు చేసి మలేషియాకు వెళ్లాడు. శుక్రవారం కూలీ పని కోసం వెళ్లి వచ్చిన లింగయ్య గుండెపోటుతో మృతి చెందినట్లు అతడి స్నేహితులు ఫోన్ చేసి తెలిపారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చొరువ తీసుకొని మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావాలని లింగయ్యకుటుంబసభ్యులు కోరుతున్నారు.

ఎస్సైకి అభినందనలు

శంకరపట్నం, జనవరి 6: స్థానిక ఎస్సై ఎల్లయ్యగౌడ్‌కు వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పావురాల కనుకయ్య, అధ్యక్షుడు తాళ్ల సురేష్, పెద్ది గట్టయ్య, కార్తీక్‌గౌడ్, శంకర్, చంద్రమౌళి, రాజేశం, సుదర్శన్ పాల్గొన్నారు.

తహసీల్దార్ ఎదుట బైండోవర్

శంకరపట్నం, జనవరి 6: మండలంలోని అంబాలపూర్ గ్రామానికి చెందిన బోధాసు వెంకట్ అనే వ్యక్తిని శనివారం స్థానిక తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ ఎల్లయ్యగౌడ్ తెలిపారు. రాత్రి పూట ఇళ్ల వద్ద అనుమానస్పదంగా తిరుగుతుండగా పట్టుకున్నామని చెప్పారు.

ఎమ్మెస్సీ సైకాలజీ ప్రాక్టికల్ తరగతులు ప్రారంభం

గణేశ్‌నగర్, జనవరి 6: పీజీ ద్వితీయ సంవత్సరం ఎంఎస్సీ సైకాలజీ ప్రాక్టికల్ తరగతులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అకాడమిక్ భవనం రూం నెం. 223 మొదటి అంతస్తు జూబ్లీ హిల్స్ హైదరాబాద్‌లో 2015 బ్యాచ్ విద్యార్థులకు తరగతుల జరుగతాయని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాంతీయ సమన్వయ కేంద్రం జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ ఇ రాజేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తరగతులు ఈ నెల 22 నుండి 27వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుండి 5గంటల వరకు జరుగుతాయని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

మరణంలోనూ ఆమె అనాథే...

» మృతదేహాన్ని ఇంటికి తీసుకురాకుండానే కడుపులో బిడ్డతో ఖననం » మారేడుగొండలో కొనసాగుతున్న మూఢనమ్మకాలు


కోమల మృతదేహం

పెద్దపల్లి టౌన్, జనవరి 6: గ్రామ అనావాయితీ ఓ అనాథ మహిళను మరణంలో కూడా మళ్లీ అనాథను చేసింది. గ్రామానికి అరిష్టం జరుగుతుందని కొన్నేళ్లుగా గ్రామంలో కట్టుబాట్లు పెట్టుకొని మూఢనమ్మకాలను స్వాగతిస్తున్నారు. ప్రపంచం ఆధునీకరణ చెంది మానవుడు అంతరిక్షం వైపు దూసుకెళ్తుంటే ఇక్కడ మాత్రం వెనుకటి రోజులు తలపింపజేస్తున్నారు. మూఢ నమ్మకాలపై పోలీసులు, అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించినా పూర్తిగా మార్పు రావడంలేదు.

జిల్లా కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్దపల్లి మండలం మారేడుగొండ గ్రామంలో ఒక మూఢచారం కొనసాగుతున్నట్లు గ్రామస్థుల ద్వారా తెలిసింది. గ్రామం అవతల ఎవరైనా మరణిస్తే ఆ మృతదేమాన్ని ఇంటికి తీసుకువస్తే అరిష్టం జరుగుతుందని, ఇల్లు వదిలి పెట్టాల్సి వస్తుందని ఊరి బయటే శ్మశాన వాటికల సమీపంలోకి తీసుకెళ్లి తర్వాత ఖననం చేస్తారని పలువురు గ్రామస్థులు తెలిపారు. ఆ గ్రామానికి చెందిన వ్యక్తి అనారోగ్యంతో ఆసుపత్రిలో మరణించినా.. రోడ్డు ప్రమాదంలో మరిణించినా గ్రామంలోకి శవాన్ని తీసుకురానివ్వని ఆనవాయితీ కొనసాగుతున్నది. ఎంతటి వారైనా బయట మరణిస్తే గ్రామ శివారులోని తాటి చెట్ల వద్దనే బంధువుల, గ్రామస్థుల సందర్శణార్థం ఉంచుతారు. అక్కడి నుంచే శ్మశానానికి తీసుకెళ్లి ఖననం చేస్తారు.

గోదావరిఖనికి చెందిన కోమల చిన్న తనంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారింది. బంధువులే ఆమెను పెంచారు. ఆమెకు మారేడుగొండ గ్రామానికి చెందిన పెనుగొండ శివతో ఎనిమిది నెలల క్రితం వివాహం జరిగింది. కోమల గర్భం దాల్చినప్పటి నుంచి అనారోగ్యంతో తరుచూ ఆస్పత్రికి వెళ్తున్నారు. ఏడు నెలల గర్భవతిగా ఉన్న కోమలకు ఆరోగ్యం సహకరించకపోవడంతో ఇటీవల గోదావరిఖని, అక్కడి నుంచి కరీంనగర్, తర్వాత వరంగల్ ఎంజీఎమ్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. కొద్ది రోజుల పాటు చికిత్స పొందిన కోమల శనివారం ఉదయం మరణించింది. ఆమె శవాన్ని గ్రామానికి తీసుకువచ్చి పెద్దలతో చర్చించారు. గర్భంతో ఉండడం వల్ల గ్రామ కట్టుబాట్లను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలిసింది. గ్రామ కట్టుబాట్ల ప్రకారం కోమల మృతదేహాన్ని తాటి చెట్ల వద్ద ఉంచి కడుపులో బిడ్డతో సహా ఖననం చేశారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాథ అయిన కోమల మరణంలోనూ మళ్లీ అనాథ అవడం స్థానికులను కలిచి వేసింది.

పెళ్లి పేరిట మోసం...

అత్యాచారం కేసు నమోదు

కరీంనగర్ క్రైం, జనవరి 6: పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనను మోసం చేశాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపల్లి ఠాణాలో పోలీసులు పండుగ శ్రావణ్‌పై అత్యాచారం కేసు నమోదు చేశారు. సిరిసిల్ల జిల్లాకు చెందిన బాధిత యువతి(27)ను పదేళ్ల క్రితం ప్రేమిస్తున్నానని కొత్తపల్లి మండలం మల్కాపూర్‌కు చెందిన పండుగ శ్రావణ్ లైంగికదాడి చేశాడు. పెళ్లి విషయం అడిగేసరికి చంపుతామని బెదిరించారు. బాధితురాలి ఫిర్యాదుతో శ్రావన్‌తోపాటు గంగవ్వ, పండుగ నర్సయ్యపై కేసు నమోదు చేవామని పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

» నిందితులపై హత్య కేసు నమోదు

కోల్‌సిటీ, జనవరి 6: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గోదావరిఖని హనుమాన్ నగర్‌లో గత డిసెంబర్ 31వ తేదిన జరిగన ఘర్షణలోతీవ్రంగా గాయపడిన ఇరుగురాళ్ల సతీష్(23) అనే యువకుడు చికిత్సపొందుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మృతి చెందాడు. మల్లికార్జున్‌నగర్‌కు చెందిన సతీష్ అతని స్నేహితుడు వంశీతో కలిసి హనుమాన్‌నగర్‌లో ఇతర స్నేహితులతో విందులో పాల్గొనేందుకు వచ్చాడు. ఈ సందర్భంగా వంశీ, సతీష్‌లు బొమ్మక సందీప్ ఇంటి ముందు కూర్చొని మద్యం సేవించేందుకు ప్రయత్నించగా ఇంటి యజమాని సందీప్ వంశీ, సతీష్‌లతో గొడవ పడ్డాడు. సతీష్, సందీప్‌లు ఘర్షణ పడుతుండగా వంశీ అక్కడి నుంచి పారిపోయి దగ్గరలో ఉన్న స్నేహితులను తీసుకువచ్చాడు. ఇంతలోనే సందీప్ మేనమామ రాజేందర్ ఇంట్లో నుంచి క్రికెట్ బ్యాట్ తీసుకువచ్చి సతీష్ తలపై కొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డ సతీష్ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. చికిత్స నిమిత్తం అతడిని హైదరాబాద్‌కు తరలించారు. పోలీసులు ఐపీసీ 324సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. శనివారం గాయపడ్డ సతీష్ మృతి చెందడంతో నిందితులపై హత్య కేసు నమోదు చేశారు. కాగా ఈ ఇద్దరితో పాటు మరికొందరు ఈ హత్యలో భాగస్వామ్యులైనట్టు సతీష్ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కాగా మృతుడి తండ్రి నర్సయ్య రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య విభాగంలో అవుట్ సోర్సింగ్ డ్రైన్ క్లీనర్‌గా పని చేస్తున్నాడు.


సతీష్ (ఫైల్)

రీసైక్లింగ్‌కు తరలిస్తున్న సబ్సిడీ గొర్రెల పట్టివేత

» ఇద్దరిపై కేసు నమోదు

ఓదెల, జనవరి 6: మండలంలోని హరిపురం నుంచి రీసైక్లింగ్‌కు తరలిస్తున్న 41 సబ్సిడీ గొర్రెలను శానగొండ వద్ద శనివారం పట్టుకొని ఇద్దరిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఏఎ్‌సఐ ప్రసాదరావు తెలిపారు. ఏఎస్ఐ కథనం ప్రకారం.. ఓదెల మండలం హరిపురానికి చెందిన మకోటి మహేష్, కర్రె స్వామికి ప్రభుత్వం సబ్సిడీ గొర్రెలను శానగొండ అనుబంధ గ్రామం గొల్లపల్లికి చెందిన జంపయ్య, సదయ్యకు విక్రయించడానికి తరలిస్తున్నారు. ఈ మేరకు అందిన సమాచారంతో వారిని పట్టుకోగా సబ్సిడీ గొర్రెలు లభ్యమయ్యాయి. వాటిని స్వాధీనం చేసుకొని హరిపురం యాదవ సొసైటీకి అప్పగించామని ఏఎస్ఐ తెలిపారు. పశువైద్యాధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రభుత్వాన్ని మోసగించిన మహేష్, స్వామిలపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

పట్టుబడిన అంతర్‌జిల్లా బైక్ దొంగ

ముస్తాబాద్, జనవరి 6: ముస్తాబాద్ పోలీసులకు సిద్దిపేట జిల్లాకు చెందిన బైక్ దొంగ చిక్కాడు. శనివారం సాయంత్రం ప్రధాన రహదారిపై అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని సీసీ పుటేజీల్లో ఎస్సై ప్రవీణ్ గమనించాడు. వెంటనే అతడిని పట్టుకొని విచారించినట్లు తెలిసింది. రెండు ద్విచక్రవాహనాలను సైతం స్వాధీన పరుచుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

మాజీ ఏఎస్ఐ మోహన్‌రెడ్డిపై మరో కేసు నమోదు

» గట్టయ్య ఆస్తి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ రద్దుచేసుకున్న బినామీ సంగీత

కరీంనగర్ క్రైం జనవరి 6: అక్రమ వడ్డీ వ్యాపారానికి సంబంధించి మాజీ ఏఎస్ఐపై బి మోహన్‌రెడ్డిపై కరీంనగర్ రెండో ఠాణాలో శనివారం మరో కేసు నమోదైంది. సీఐ టి మహేష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్‌లోని జ్యోతినగర్‌కు చెందిన గుర్రం అమరేంద్రి 2009లో మోహన్‌రెడ్డి వద్ద 8 శాతం వడ్డీకి 13 లక్షలు అప్పుగా తీసుకున్నది. ష్యూరిటీగా 7 చెక్స్, 6 ప్రాసంరిరోట్లు, ఖాళీ బాండ్‌పేపర్స్, తెల్లకాగితాలపై సంతకాలు చేయడంతోపాటు ఆమె పేరిట మంకమ్మతోటలో ఉన్న కోటి రూపాయల విలువైన ఇంటిని మోహన్‌రెడ్డి బినామి బత్తిని తిరుపతిగౌడ్ పేరిట 209 ఆగస్టు 12న జీపీఏ చేసింది. 13 లక్షలకు నెలకు 1.04 లక్షల వంతున వడ్డీ కింద 8 నెలల వడ్డీ 8.32 లక్షలతోపాటు అప్పు బాపతు 6 లక్షలు చెల్లించారు. మొగతా 7 లక్షల అప్పు, వడ్డీ మరో రెండు నెలల్లో చెల్లిస్తామని చెప్పినా వినకుండా ఏఎస్ఐ మోహన్‌రెడ్డి, అతడి అనుచరులు 2010 జూన్ 6న ఇంటికి వచ్చి దౌర్జన్యం చేశారు. రివాల్వర్‌తో బెదిరించి బంగారం, వెండి ఆభరణాలతో పాటు స్కూటీని బలవంతంగా తీసుకెళ్లారు. బత్తిని తిరుపతిగౌడ్ పేరిట జీపీఏగా ఉన్న అమరేంద్రి ఇల్లును జూలై 21న పింగిలి అలియాస్ అయిరెడ్డి శ్యామలాదేవి పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు. డబ్బులు, బంగారం, వెండితో తీసుకున్న అప్పు చెల్లించినా తన ఇంటిని తిరిగి తనకు ఇవ్వకుండా చంపుతానని బెదిరించి కబ్జా చేసిన మోహన్‌రెడ్డితో పాటు అతడి బినామీలు, అనుచరులపై చర్యలుతీసుకోవాలని బాధితురాలు గుర్రం అమరేంద్రి ఇచ్చిన ఫిర్యాదుతో మోహన్‌రెడ్డి, బత్తిని తిరుపతి గౌడ్, ఆర్ నర్సింగం, ఇట్టిరెడ్డి శ్రీపాల్‌రెడ్డి, పుర్మ శ్రీధర్ రెడ్డి, పర్మిందర్‌సింగ్, పులుగం మల్లేశం, బొబ్బల మహేందర్‌రెడ్డి, పర్శరాం గౌడ్, పూదరి శ్రీనివాస్ పై పోలీసులు కేసులు నమోదు చేశారు.

పోతర్ల గట్టయ్య ఆస్థి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌ను మోహన్‌రెడ్డి బినామి ఇట్టెడి సంగీత శనివారం రద్దుచేసుకున్నది. దీంతో పోతర్ల గట్టయ్య తనకు చెందిన 40 లక్షల ఆస్థి(భవనం) తిరిగి పొందాడు. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్‌కు చెందిన పోతర్ల గట్టయ్య 2013 సంవత్సరంలో ఏఎస్ఐ మోహన్‌రెడ్డి వద్ద 12 లక్షలు అప్పుగా తీసుకుని సెక్యూరిటీగా కోతిరాంపూర్‌లోని అతడి భవనాన్ని జీపీఏ అండ్ సేల్‌డీడ్ చేశాడు. ఈ సేల్‌డీడ్ ఆధారంగా మోహన్‌రెడ్డి తన బినామీ ఇట్టెడి సంగీత పేరిట ఆ భవనాన్ని రిజిస్ట్రేషన్ చేయించాడు. అయితే అప్పు తీసుకున్న గట్టయ్య నెలకు 48 వేలు వంతున మార్చి 2013 నుంచి 2015 డిసెంబర్ వరకు అప్పుకు వడ్డీ 15 లక్షలు, అప్పు తీసుకున్న 12 లక్షలు కలిపి మొత్తం 27 లక్షలు మోహన్‌రెడ్డికి చెల్లించాడు. అప్పుచెల్లించిన తర్వాత తన ఇల్లు తనకు రిజిస్ట్రేషన్ చేయాలని కోరగా ఇంకా 20 లక్షలు చెల్లించాలని, లేదంటే చంపుతామని మోహన్‌రెడ్డితోపాటు ఆయన బావమరిది ఇట్టిరెడ్డి శ్రీపాల్‌రెడ్డి, బానాల రమణారెడ్డి, మోహన్‌రెడ్డి భార్య లత, కొడుకు అక్షయ్‌రెడ్డి, బినామీలు ఇట్టెడి సంగీత, ఆమె భర్త ఎల్లారెడ్డిలు బెదిరించారు. మోహన్ రెడ్డి అనుచరుడు పర్మిందర్‌సింగ్‌ను డబ్బుల కోసం గట్టయ్య ఇంటికి పంపించి బలవంతంగా తన ఫైనాన్స్‌కు తీసుకువెళ్లి నిర్భంధించారు. తన తల్లి కర్మకాండ ఉందని ఎంత బతిమాలినా వినకుండా అప్పు చెల్లించనిదే విడిచిపెట్టమని బెదిరించారు. దీనిపై గట్టయ్య కరీంనగర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా మోహన్‌రెడ్డి తన అధికారాన్ని దుర్వినియోగం చేసి గట్టయ్య 40 లక్షల ఆస్థిని కబ్జా చేసేందుకు కుట్ర చేశాడని మోహన్‌రెడ్డితోపాటు అయన అనుచరులు, బినామీలపై ఈ నెల 3న ఏసీబీ అధికారులు క్రిమినల్ కేసు నమోదు చేశారు.

దీంతో దిగివచ్చిన మోహన్‌రెడ్డి బినామి అయిన ఆట్టెడి సంగీత శనివారం కరీంనగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంకు వచ్చి తన పేరిట రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్‌ను రద్దు చేసుకున్నది. కాగా మాజీ ఏఎస్ఐ బి మోహన్‌రెడ్డిపై అవినీతి నిరోధకశాఖలో ఆదాయంకు మించి ఆస్తుల కేసుతో పాటు అక్రమ వడ్డీ వ్యాపారంకు సంబంధించి సీఐడీ పోలీసులు 55 కేసులు నమోదు చేయగా ఏసీబీలో మరో ఆరు కేసులు నమోదయ్యాయి.

సంక్షిప్తం

పురుగులమందు తాగి ఒకరి మృతి

ఎలిగేడు, జనవరి 6: మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన శనిగరపు లక్ష్మినారాయణ(50) శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి చనిపోయాడని హెడ్ కానిస్టేబుల్ రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెందిన లక్ష్మినారాయణ పురుగులమందు తాగాడు. కుటుంబసభ్యులు గమనించి సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా శనివారం సాయంత్రం మృతిచెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుఒని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య


జయకుమార్ మృతదేహం

సిరిసిల్ల క్రైం, జనవరి 6 : పట్టణంలోని బైపాస్ రహదారి పక్కన గల ఎస్సీ కాలనీలో ఓ యువకుడు శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ముద్రకోల జయకుమార్(20) అనే యువకుడు పురుగుమందు తాగి చనిపోయాడు. కుటుంబ సభ్యులు మందలించారని మనస్థాపం చెంది అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తెలుస్తోంది. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిరిసిల్ల టౌన్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

అగ్నిప్రమాదంలో రైతుకు గాయాలు

మంథనిరూరల్, జనవరి 6: మండలంలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన ఇసంపెల్లి పాపయ్య అనే రైతుకు చెందిన ఐదు క్వింటాళ్ల పత్తి శుక్రవారం ఆర్ధరాత్రి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని అంటుకొని దగ్ధమైంది. మంటలను ఆర్పే ప్రయత్నంలో పాపయ్యకు కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు అతడిని మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈ ప్రమాదంలో రూ. 30 వేల నష్టం జరిగిందని బాధిత కుటుంబసభ్యులు తెలిపారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

బావిలో పడి ఉపాధ్యాయుడి మృతి

చొప్పదండి, జనవరి 6: చొప్పదండిలోని గుమ్లాపూర్ రోడ్డులో వ్యవసాయబావిలో పడి ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు శనివారం మరణించాడు. ఎస్ఐ చంద్రశేఖర్ కథనం మేరకు చొప్పదండికి చెందిన లోక రాజేశ్వర్ రెడ్డి(52) తన వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తూ కాలుజారి పడి మరణించాడు. రాజేశ్వర్ రెడ్డి ధర్మారం మండలం దొంగతుర్తి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


కొడుముంజ రీచ్‌ను పరిశీలిస్తున్న టీఎస్‌ఎండీసీ అధికారులు

టీఎస్‌ఎండీసీ పరిధిలోకి ఇసుక రీచ్‌లు

సిరిసిల్ల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మానేరు వాగులో ఇసుక రీచ్‌ల వద్ద జరుగుతున్న దోపిడీ నివారణపై అధికార యంత్రాంగం కదిలింది. శనివారం టీఎస్‌ఎండీసీ ఎండీ ఆదేశాల మేరకు జనరల్ మేనేజర్ రాజేందర్‌రెడ్డి, ప్రాజెక్ట్ అధికారి తారక్‌నాథ్‌రెడ్డి, మైనింగ్ ఏడీ సైదులు, సిరిసిల్ల శివారులోని కోడుముంజ రీచ్‌లను పరిశీలించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకు ఇరిగేషన్, ఇతర ప్రైవేటు రంగాలకు అందించే ఇసుకరీచ్‌లన్ని టీఎస్‌ఎండీసీ పరిధిలోకి తీసుకరావడంతో పాటు ఆన్‌లైన్ విధానాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించారు.

రెండు మూడు రోజుల్లోనే ఆన్‌లైన్ విధానం ప్రారంభం కానున్నట్లు అధికారులు తెలిపారు.

మిషన్ కాకతీయ నాలుగో విడతకు

గ్రీన్‌సిగ్నల్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

మిషన్ కాకతీయ నాలుగో విడతకు ఫిబ్రవరిలో శ్రీకారం చుట్టనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం వడివడిగా నిర్ణయాలు తీసుకుంటుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 301 చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు 76 కోట్ల 56 లక్షల రూపాయలు వెచ్చించేందుకు వీలుగా పరిపాలనా అనుమతులను మంజూరు చేసింది. మూడు విడతలుగా చేపట్టిన పనులు కొనసాగుతుండగానే వాటిని వేగవంతం చేస్తూ నాలుగో విడత పనులను చేపట్టేందుకు ఉత్తర్వులు జారీ చేసింది.

● 15లోగా టెండర్లు

ఈనెల 15వ తేదీలోగా టెండర్లను పిలిచి ఫిబ్రవరి నెలారంభం నుంచి పనులు చేపట్టేందుకు నీటిపారుదలశాఖ ఏర్పాట్లు చేస్తున్నది.

- కరీంనగర్ జిల్లా పరిధిలో 3 కోట్ల 60 లక్షలతో 20 చెరువులు
- జగిత్యాల జిల్లాలో 16 కోట్ల 73 లక్షల అంచనా వ్యయంతో 88 చెరువులు
- పెద్దపల్లి జిల్లాలో 44 కోట్ల 92 లక్షలతో 150 చెరువులు
- రాజన్నసిరిసిల్లలో 11 కోట్ల 24 లక్షల రూపాయలతో 43 చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులను జారీ చేసింది.

నాలుగో విడతలో కరీంనగర్ జిల్లాలో 218 పనులను, పెద్దపల్లి జిల్లాలో 176 పనులను, జగిత్యాల జిల్లాలో 154 పనులను, రాజన్నసిరిసిల్ల జిల్లాలో 58 పనులను చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం 301 పనులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులను ఇచ్చింది. మిగిలిన అన్ని పనులకు దశలవారీగా పరిపాలనా అనుమతులు వస్తాయని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 5,998 చెరువులు, కుంటలు ఉండగా జిల్లాల విభజనతో సిద్ధిపేట, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్ అర్బన్ జిల్లాలకు కొన్ని చెరువులు, కుంటలు వెళ్లిపోయాయి. కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో 4,445 చెరువులు, కుంటలు ఉన్నాయి. వీటిలోనుంచి గత మూడు విడతల్లో 2,171 చెరువులకు మరమ్మతు, పునరుద్ధరణ పనులను చేపట్టారు. నాలుగో విడత 643 చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మూడు విడతల్లో 2,171 చెరువు పనులకు 795.95 కోట్లు అంచనా వేశారు. మొదటి విడతలో 643 చెరువులకు గాను 631 పనులు పూర్తయ్యాయి. రెండో విడతలో 863 చెరువులు పునరుద్ధరణ పనులు చేయాల్సి ఉండగా 859 చెరువుల పనులను మాత్రమే ప్రారంభించారు. అందులో 581 చెరువు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. మిగతావి ఇంకా పూర్తి కావాల్సి ఉంది. మూడో విడతలో 664 చెరువులకు ప్రభుత్వం ఆమోదం తెలిపినప్పటికి 654 చెరువులకు టెండర్లు పిలిచి 649 పనులను మాత్రమే మొదలుపెట్టారు. మొత్తం మూడు విడతల్లో జిల్లాలో 2171 చెరువులకు గాను 1212 చెరువుల పనురుద్ధరణ పనులు పూర్తయ్యాయి. ఇందుకోసం అధికారులు ఇప్పటి వరకు 213.95 కోట్ల రూపాయలను కాంట్రాక్టర్లకు చెల్లించినట్లు తెలిసింది. వివిధ స్థాయిల్లో ఉన్న 859 పనులతోపాటు నాల్గవ విడత 643 చెరువుల పునరుద్ధరణ పనులు పూర్తయ్యేందుకు అధికారులు ప్రత్యేక చర్య తీసుకోవాల్సి ఉంది.



● నాణ్యతపై అనుమానాలు

కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో చాలాచోట్ల చేపట్టిన మిషన్ కాకతీయ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని, నామమాత్రంగా మట్టి తరలింపు చేపట్టి బిల్లులు పొందినట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల రికార్డుల్లో వెల్లడయింది.

కాంట్రాక్టర్లు, అధికారుల మధ్య అవగాహనతోనే ఈ అవినీతి జరిగినట్లు ఆరోపణలున్నాయి. చెరువులకు సంబంధించిన తూ ములు, అలుగుల నిర్మాణంలో నాణ్యతా సరిగా ఉండడం లేదని చెరువు కట్టల ఎత్తు పెంచడం లో కూడా నిబంధనలు ఉల్లంఘించారని ఫిర్యాదులున్నవి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ కాకతీయ నాల్గవ విడత పనుల్లోనైనా నాణ్యతా ప్రమాణాలను పాటించేలా, పనులు వేగంగా చేపట్టి నిర్ణీత వ్యవధిలోగా పూర్తయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందనే భావన వ్యక్తమవుతోంది.

'మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలి'

తిమ్మాపూర్, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ పనులను వేగవంతం చేయాలని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి అధికారులను ఏజెన్సీలను ఆదేశించారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితాసబర్వాల్‌తో కలిసి మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి మండలంలోని అల్గునూర్ గ్రామ శివారులో గల రా వాటర్ పంప్‌హౌస్, సంపును శనివారం పరిశీలించారు. అనంతరం ఎల్ఎండీ కాలనీలోని మిషన్ భగీరథ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఆవరణలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నెల 1 నుంచి 25 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బల్క్ వాటర్ ట్రయల్ రన్‌లు చేయాలన్నారు. 30వ తేదీ లోగా అన్ని గ్రామాలకు నీరు చేరేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. హుజురాబాద్‌లో పైపులైన్ పనులు, రోడ్డు వెడల్పు పనులు ఉండడం వల్ల అక్కడ పనులు మందకోడిగా సాగుతున్నాయని అధికారులు ప్రశాంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితాసబర్వాల్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్‌ని వెంట తీసుకు వెళ్లి తక్షణమే రోడ్డు వెడల్పు పనుల ఇబ్బందులను తొలగించుకొని ఈ నెల 25 లోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్ఎండీ నుంచి 664 హ్యాబిటేషన్లకు నీరు అందిస్తున్నామని ఎల్ఎండీ వద్ద గల వాటర్ కలెక్షన్ వెల్‌లో ఈ నెల 15లోగా మోటారు పంపుల బిగింపు పూర్తి అవుతుందని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గ పరిధిలో 230, హ్యాబిటేసన్లకు, జనవరి 22న బల్క్ వాటర్ ట్రయల్ రన్ నిర్వహిస్తామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని 291 హ్యాబిటేషన్లకు ఎల్ఎండీ నుంచి నీటి సరఫరా జరుగుతుందని, 7-8 కిలోమీటర్ల పైపులైన్ పనులు మిగిలి ఉన్నాయని, అదనపు టీంలను ఏర్పాటు చేసి ఈ నెల 25న ట్రయల్ రన్ నిర్వహిస్తామని తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో 133 హ్యాబిటేషన్లకు తాగునీరు అందించడానికి 25న ట్రయల్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలోని 56 హ్యాబిటేషన్లలో పనులు పూర్తయి ట్ర యల్ రన్ కూడా నిర్వహించామన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 108 గ్రామాలకు తాగునీరు అందించడానికి 8 కిలోమీటర్ల పైపులైన్ పనులు మిగిలి ఉన్నాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి జనవరి 25న ట్రయల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు.


సమావేశంలో మాట్లాడుతున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి

రామగుండం నియోజకవర్గంలో 50 హ్యాబిటేషన్లకు జనవరి 20న, మంథని నియోజకవర్గంలో 151 హ్యాబిటేషన్లకు జనవరి 25న, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గంలోని 468 హ్యాబిటేషన్ల్‌కు జనవరి 15న, చొప్పదండి నియోజకవర్గంలోని 163 హ్యాబిటేషన్లకు జనవరి 25న , డబ్బా సెగ్మంట్‌లో జనవరి 22న ట్రయల్ రన్ నిర్వహించాలని అధకారులను ఆదేశించారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో పైపులైన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా మంజూరైన జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూమని కొత్త చట్టం ప్రకారం సేకరించాలనికలక్టర్లకు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను మంత్రులు పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, మానకొండూర్, కరీంనగర్, పెద్దపల్లి, మంథని, కోరుట్ల శాసనసభ్యులు రసమయి బాలకిషన్, గంగుల కమలాకర్, దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధు, కె విద్యాసాగర్‌రావు, సిద్దిపేట, జగిత్యాల కలెక్టర్లు వెంకట్రామిరెడ్డి, డాక్టర్ ఎ శరత్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రావీణ్య, జాయింట్ కలెక్టర్ బి శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఎన్‌సీ సురేందర్, సీఈ జగన్మోహన్ రెడ్డి, ఎస్ఈ అమరేంద్ర పాల్గొన్నారు.

దళితులను ఏకం చేస్తాం

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె లక్ష్మణ్

వేములవాడ, జనవరి 6: రాష్ట్రంలోని దళితులందరినీ ఏకం చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె లక్ష్మణ్ అన్నారు. వేములవాడలో శనివారం జరిగిన దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడులను, అణచివేత ధోరణిని ప్రశ్నించేందుకు దళిత అదాలత్‌లు నిర్వహిస్తామని తెలిపారు. అధికారంలోకి రాగానే కేసీఆర్ దళితులకు ఇచ్చిన హామీని విస్మరించి తానే ముఖ్యమం త్రి పీఠంపై కూర్చుని వారికి అన్యాయం చేశారన్నారు. ఉపముఖ్యమంత్రిగా ఉన్న దళితుడైన డాక్టర్ రాజయ్యను అర్ధరాత్రి పూట ఒక్క కలం పోటుతో అకారణంగా పదవి నుండి తొలగించి దళితులను అవమానించారని విమర్శించారు. అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా దళితులకు మూడెకరాల భూమి కేటాయించలేదని అన్నారు. మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో దళితులపై దాడులు, అణచివేత తీవ్రమైందన్నారు. ఇసుక మాఫియా ఆగడాలను ప్రశ్నించిన నేరెళ్ల దళితులను చిత్రహింసలకు గురిచేసి జైలుపాలు చేశారని విమర్శించారు. రాష్ట్రంలో దళితులందరినీ ఏకం చేయాల్సిన బాధ్యత దళిత మోర్చాపై ఉందని అన్నారు. సమావేశంలో దళిత మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి డా.చీ.న. రాము, రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి శంకర్ పాల్గొన్నారు.

ఇసుక తుఫాన్

ఇసుక రీచ్‌లన్నీ ముఖ్యమంత్రి బంధువులవే

● టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్



కరీంనగర్ అర్బన్, జనవరి 6: ఉమ్మడి జిల్లాలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌లన్నీ సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులు, బంధువులవేనని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఆయన కరీంనగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇసుక అక్రమ దందాలో ముఖ్యమంత్రి బంధువులున్న కారణంగానే దాడులు జరుగుతున్నా స్పందించడంలేదన్నారు. ఇసుక అక్రమ రవాణాలేదని చెబుతున్న టీఆర్ఎస్ నాయకులు... ఆంధ్రజ్యోతిలో ఇసుక దందాపై వరుసకథనాలు వచ్చిన తరువాత సిరిసిల్ల కలెక్టర్ 30 లారీలను సీజ్ చేశారని, ఈ ఘటనలతోనైనా ఇసుక అక్రమదందా సాగుతున్నట్లు ఒప్పుకుంటారా? అని ప్రశ్నించారు. నిజామాబాద్ ఘటనలో మృతుడు వీఆర్ఏ కాదని కేటీఆర్ మాట్లాడడం సిగ్గుచేటన్నారు. మంత్రి హరీష్‌రావు ఒత్తిడితోనే ఇసుకరీచ్‌లలో నీరు వస్తే దందా సాగదనే నెపంతో వరదకాలువకు నీటిని నిలిపివేశారని అన్నారు. ఉమ్మడి జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. సమావేశంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కర్ర రాజశేఖర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఆకుల ప్రకాశ్, మాజీ మేయర్ డి శంకర్, కార్పొరేటర్ అజిత్‌రావు, నాయకులు మేడిపల్లి సత్యం, వీరారెడ్డి, పొన్నం సత్యనారాయణ, కటకం వెంకటరమణ పాల్గొన్నారు.

అధికారికంగా ఇసుక స్మగ్లింగ్ జరుగుతోంది

● డీసీసీ అధ్యక్షుడు మృత్యుంజయం



సిరిసిల్ల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): గోదావరి, మానేరు నదుల నుంచి ప్రభుత్వమే అధికారికంగా ఇసుక స్మగ్లింగ్‌ను ప్రోత్సహిస్తోందని డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం అన్నారు. శనివారం సిరిసిల్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గోదావరి నది, మానేరు వాగు నుంచి ఆక్రమ ఇసుక రవాణా వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, సహజ వనరుల దోపిడీ జరుగుతోందని అన్నారు .సిరిసిల్ల ప్రాంతానికి స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుకను ఇవ్వాలని, ఇందుకోసం ఈ నెల 9న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామని అన్నారు. వేములవాడ రాజన్నకే శఠగోపం పెట్టారని సంవత్సరానికి వంద కోట్లు ఇస్తామని చెప్పి 50 కోట్లు మాత్రమే ఇచ్చారని అన్నారు. సమావేశంలో సెస్ మాజీ చైర్మన్ నాగుల సత్యనారాయణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు అకునూరి బాలరాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్ర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాడు భయం.. నేడు అభయం...



- దొంగల మర్రి వద్ద మారిన పరిస్థితి
- పోలీస్ చెక్‌పోస్ట్‌తో ప్రయాణికులకు భద్రత

కరీంనగర్ నుంచి జగిత్యాల వెళ్లే రోడ్డు.. రాత్రి అయ్యిందంటే చాలు.. వాహనదారుల వెన్నుల్లో వణుకు పుట్టేది.. పూడూర్, కొండగట్టు స్టేజీల మధ్య ఉన్న దొంగల మర్రిని దాటేంత వరకు ప్రాణాలను అరచేతిలో పట్టుకునేవారు.. ఈ ప్రాంతంలో పెద్ద మర్రి చెట్టు ఉండేది.. చుట్టూ గుట్టలు, చెట్ల పొదలతో చూడగానే భయం పుట్టేది.. చీకటి పడంగానే దొంగలు రోడ్డుపై చెట్లు పడవేసి వాహనాలను ఆపేవారు.. ప్రయాణికులను దోపిడీ చేసేవారు.. రానురాను పరిస్థితులు మారాయి.. సమాచార వ్యవస్థ మెరుగైంది.. పోలీస్ స్టేషన్లు పెరిగాయి.. దొంగల మర్రి వద్ద పోలీస్ చెక్‌పోస్ట్ వెలిసింది.. ప్రయాణికులకు భద్రత పెరిగింది.. అక్రమ దందాలకు కళ్లెం పడింది..



దొంగలమర్రి వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్



చెక్ పోస్ట్ వద్ద పర్మిట్‌లను పరిశీలిస్తున్న పోలీస్ అధికారి

కొడిమ్యాల, జనవరి 6: దొంగలమర్రి ప్రాంతం నుంచి ప్రయాణించాలంటే ఒకప్పుడు భయం.. భయంగా ఉండేది. కొన్ని సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో దొంగలు కాపుకాసి దారిదోపిడీ చేసేవారు. దొంగలమర్రి చౌరస్తా అంటేనే జనం భయపడేవారు. ఇక్కడ ఒక పెద్ద మర్రిచెట్టు ఉండేది. ఈ ప్రాంతంలోనే దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండటంతో దొంగలమర్రి అనే పేరు వచ్చింది. దొంగలు రాత్రివేళ కాపు కాసి ప్రయాణికులను దోచుకునేవారు. 2000 సంవత్సరం వరకు దోపిడీలు జరిగాయి. ఇప్పుడు పరిస్థితి మారింది.. వరుసగా ఫిర్యాదు రావడంతో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ చేపట్టారు.. 2016 డిసెంబర్ 12న దొంగలమర్రి బస్‌స్టేజీ వద్ద పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసారు. సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశారు. చెక్ పోస్ట్ వద్ద రేయింబవళ్లు పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు.. దీంతో ప్రయాణికులకు భద్రత పెరిగింది..



దొంగలమర్రి చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు

చెక్‌పోస్టు ఏర్పాటుతో ...

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వాహనాల్లో వెళ్లే భక్తులు, జేఎన్టీయూకు వెళ్లే వారు ఎంతో భయపడాల్సి వచ్చేది. పోలీస్ చెక్‌పోస్ట్ ఏర్పాటుతో ఎలాంటి భయం లేకుండా పోయింది. ఈ రహదారిపై ఎలాంటి ప్రమాదం జరిగినా వెంటనే పోలీస్ చెక్‌పోస్ట్ సిబ్బంది అప్రమత్తమవుతున్నారు. ఈ ఏరియా అటవీ ప్రాంతం కావడంతో కలప అక్రమ రవాణా, ఇసుక రవాణా జోరుగా సాగుతుండేది. చెక్‌పోస్టు ఏర్పాటుతో అక్రమదందాలకు అడ్డుకట్ట పడింది. సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడంతో అక్రమ కలప, ఇసుక రవాణా పూర్తిగా తగ్గిపోయింది. చెక్ పోస్ట్ వద్ద రేయింబవళ్లు పోలీసులు విధులు నిర్వహిస్తుంటారు. హిమ్మతు రావుపేట గ్రామానికి చెందిన తిర్మాలాపూర్ సింగిల్ విండో ఛైర్మెన్ పునుగోటి కృష్ణారావు సుమారు 60 వేల రూపాయలతో ఈ పోలీస్ చెక్ పోస్ట్‌ను నిర్మించారు. ప్రజల సహకారంతో ఇరువైపులా సీసీ కెమెరాలను, ఏర్పాటు చేశారు. కరీంనగర్ ఎంపీ బోయినిపెల్లి వినోద్‌కుమార్ రెండు లక్షల రూపాయలతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయించారు. పోలీస్ చెక్‌పోస్ట్ ఏర్పాటుతో వాహనాల వేగం కొంత మేరకు తగ్గినది. వేగం నియంత్రణతో ప్రమాదాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది.



ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశాం..: ఎస్పీ అనంతశర్మ

దొంగలమర్రి వద్ద చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశాం. జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ నుంచి కరీంనగర్ వరకు సుమారు 49 కిలోమీటర్ల దూరం ఈ ప్రధాన రహదారిపై పోలీస్ స్టేషన్‌లేక పోవటంతో గతంలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలు జరుగకుండా చూస్తున్నాం. జేఎన్‌టీయూ విద్యార్థు లకు, కొండగట్టు ఆంజనేయస్వామి దర్శించుకునే భక్తులకు చెక్‌పోస్టు వల్ల ఎంతో ఉపయోగం ఉంది.

నిర్లక్ష్యపు నీడలో శివకేశవాలయం

- పట్టించుకునే వారు లేక శిథిలావస్థకు
- ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలంటున్న భక్తులు



శివలింగం




కేశవులు



చొప్పదండిలోని శివకేశవాలయం

చొప్పదండి, జనవరి 6 : దక్షిణ భారతదేశంలో అరుదైన ఆలయంగా చొప్పదండి శివకేశవ ఆలయానికి గుర్తింపు ఉంది. శివుడు, కేశవుడు ఎదురెదురుగా ఉన్న ఆలయాలు దేశంలో అతి తక్కువ సంఖ్యలో ఉంటాయి. చొప్పదండిలో 1,150 ఏళ్ల క్రితం చాళుక్యుల కాలంలో నిర్మించిన ఈ ఆలయంలో శివుడు, కేశవుడు ఎదురెదురుగా ఉండి పూజలందుకుంటున్నారు. చాళుక్యుల రాజైన రెండో తైలపుని కాలానికి చెందిన దుగ్గిరాముడు అనే అధికారి తన కూతురు అచచ్చె(అచవ్వ) పేరిట ఈ ఆలయాన్ని క్రీ.శ.1008లో నిర్మించినట్లు మెలకుంట సమీపంలో లభ్యమైన ఒక శాసనంలో ఉంది. విశాలమైన ప్రాకారాల మధ్య పెద్ద శిలలతో తూర్పు వైపు ముఖంతో ఈ ఆలయం ఉంది. కుట్టు ప్రాకారం రాతితో నిర్మించి మధ్యలో సొరంగమార్గం ఉండడం ఈ ఆలయ ప్రత్యేకత దేవాలయానికి దక్షిణ దిశలో జనమేజయుని కాలంనాటి యజ్ఞగుండం ఉంది. ఇక్కడి శివలింగం ఇసుకతో చేసినది. ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ మాస పంచమి రోజు ఇక్కడ జాతర వైభవంగా జరుగుతుంది. ఇంత చరిత్ర ఉన్న ఆలయానికి ఇటు ప్రజల నుంచిగానీ, అటు ప్రభుత్వం నుంచిగానీ ఆదరణ, ప్రోత్సాహం లేదు. ప్రతి సంవత్సరం జాతరకు కొంత మేరకు ఆదాయం వస్తుంది. ఈ జాతరను స్థానిక వివేకానంద యూత్ క్లబ్‌తో పాటు అర్చక కమిటీ, రథోత్సవ కమిటీ, దీపోత్సవ కమిటీలు నిర్వహిస్తున్నాయి. భక్తుల విరాళాలు తప్ప ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఈ ఆలయ అభివృద్ధికి నిధులు రాలేదు. ఈ ప్రాచీన ఆలయంలో గుప్త నిధులు ఉన్నాయనే అనుమానంతో అనేకసార్లు గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు జరిపారు. ఆలయం గురించి పట్టించుకునేవారు లేకపోవడంతో శిథిలావస్థలకు చేరుకుంటోంది..

ప్రభుత్వం నిధులు అందించాలి... జనగామ సత్యనారాయణ, ఆలయ పూజారి



ప్రాచీన కాలం నాటి ఈ ఆలయం అభివృద్ధికి ప్రభుత్వం నిధులు అందించాలి. కనీసం ఈ ఆలయం ధూపదీప నైవేద్యానికి కూడా నోచుకోవడం లేదు. ప్రజా ప్రతినిధులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది. పండుగల సందర్భంగానే ప్రజలు వచ్చిపోతుంటారు. ఆలయానికి ప్రహరీ నిర్మించాలి.

అభివృద్ధి చేయాలి...: పొన్నాల తిరుపతి, చొప్పదండి



వెయ్యేళ్ల కిందటి ఈ ప్రాచీన ఆలయాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడా ఆలయం అభివృద్ధికి నిధులు కేటాయించ లేదు. గుప్త నిధుల కోసం తవ్వకాలు జరపడంతో ఆలయం శిథిలావస్థలకు చేరుకుంది.

అరుదైన ఆలయాన్ని అభివృద్ధి చేయాలి... బొద్దుల వెంకటేశం, క్లబ్ అధ్యక్షుడు



దక్షిణ భారత దేశంలోనే శివుడు, కేశవుడు ఎదురెదురుగా ఉన్న ఆలయాలు లేవు. చొప్పదండి శివకేశవ ఆలయంలో మాత్రం ఎదురెదురుగా ఉన్నారు. ఇలాంటి ప్రాచీన ఆలయాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజల భాగస్వామ్యంతో యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్వహిస్తున్నాం.

అవనిపై హరివిల్లు



రెండో బహుమతి పొందిన ముగ్గుతో జోడు పద్మ



మూడో బహుమతి పొందిన ముగ్గుతో బొమ్మదేవి తార



నృత్యాలు చేస్తున్న పోటీల్లో పాల్గొన్న యువతులు, మహిళలు



పెద్దపల్లి వైశ్యభవన్‌లో ముత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు, యువతులు

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ముత్యాల ముగ్గుల పోటీ నిర్వహించారు. కార్యక్రమానికి 88 మంది యువతులు, మహిళలు హాజరై పోటీల్లో పాల్గొన్నారు. "ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు టాటా జెమినీ టీ, టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్ సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు స్పాన్సరర్స్‌గా వ్యవహరించారు.



ముత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలతో ముఖ్యఅతిథులు







ముగ్గులను చూస్తున్న మహిళలు, పరిశీలిస్తున్న తానిపర్తి తిరుపతిరావు ఆంధ్రజ్యోతి దినపత్రిక, ఏబీఎన్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ బుర్ర సంపత్‌కుమార్ గౌడ్, అంజన్న, న్యాయనిర్ణేతలు

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హేమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హేమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాత్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంధ సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌ఫైబర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

SSC CGL TIER-II *MODEL PAPER*

(నిన్నటి స్టడీ తరువాయి)

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (41-60): A sentence has been given in Active/Passive Voice. Out of the four alternatives suggested below, select the one which best expresses the same sentence in Passive/Active Voice.

41. India is evolving a new plan to control her population.
(A) A new plan is evolved by India to control her population.
(B) A new plan has been evolved by India to control her population.
(C) A new plan was being evolved to control her population by India.
(D) A new plan is being evolved by India to control her population.
42. We found the lock broken last night.
(A) The lock was found by us breaking last night.
(B) The lock was found broken last night.
(C) The lock was broken by us last night.
(D) The broken lock we found last night.
43. They should shoot the traitor dead.
(A) The traitor should be shot at by them.
(B) The traitor should be shot them.
(C) The traitor should be shot dead .
(D) The traitor is shot by them.
44. Who inaugurated the fair?
(A) The fair was inaugurated by whom?
(B) The fair is inaugurated by who ?
(C) By whom was the fair inaugurated?
(D) By who was the fair inaugurated?
45. When he left school, the textbooks were put aside by him and were never reopened.
(A) After he left school, he put aside his textbooks and they were never reopened
(B) He put aside his textbooks when he left school and never reopened them.
(C) He put aside his textbooks when he left school and were never reopened by him.
(D) He put aside his textbooks as he left school and never reopened.
46. A selfish person foists all his problems on unfortunate friend.
(A) All the problems are foisted by a person on his unfortunate friend.
(B) Foisted on his unfortunate friend the problems of a selfish person.
(C) All his problems are foisted unfortunate friend by a selfish.
(D) All the problems are foisted unfortunate friend by a selfish.
47. End the war now!
(A) Now must the war be ended.
(B) The war must be ended now.
(C) You must end the war now.
(D) Must the war be ended now.
48. I was constantly being asked for money.
(A) I was constantly asking for money.
(B) They constantly asked for money.
(C) I constantly asked them for money.
(D) They were constantly asking for money.
49. How much a month are you paid?
(A) How much a month do you pay.
(B) In a month how much do you pay.
(C) How much a month do they pay you.
(D) How much a month do you pay them.
50. Someone saw him stealing.
(A) He was seen stealing by someone.
(B) He was seen stealing.
(C) He was seen by one when he is stealing.
(D) He is seen by someone stealing
51. This unexpected news made me numb.
(A) I was made numb by the unexpected news.
(B) I am made numb by the unexpected news.
(C) I have made numb by the unexpected news.
(D) I had been made numb by the unexpected news.
52. The students are rehearsing the play.
(A) The play is being rehearsed by the students.
(B) The play was being rehearsed by the students.
(C) The play is rehearsed by the students.
(D)The play is been rehearsed by the students.
53. The agent had disclosed the secret before it was evening.
(A) The secret was disclosed by the agent before it was evening.
(B) The secret had disclosed by the agent before it had been evening.
(C) The secret had been disclosed by the agent before it was evening.
(D) The secret was disclosed by the agent before it had been evening.
54. Surely the lost child must have been found by now.
(A) Surely must have found the lost child by now.
(B) Surely some one must have found the lost child by now.
(C) Surely now must have found the lost child.
(D) Now must have found the lost child surely.
55. Why did he deprive you of the membership?
(A) Why you were deprived of the membership
(B) Why were you deprived of his membership by him
(C) Why was he deprived of his membership
(D)Why were you deprived of the membership by him.
56. The news has been brought to us by him.
(A) He brought us the news.
(B) He has brought us the news.
(C) He was brought the news to us.
(D) We brought the news to him.
57. The people couldn't move me to the hospital and the doctor operated on me at home.
(A) I couldn't be moved to the hospital and was operated on at home.
(B) I couldn't be moved to the hospital and I had to be operated on at home.
(C) I couldn't be moved to the hospital and I was operated on at home by the doctor.
(D) I couldn't be moved to the hospital by the people and operated on at home.
58. Not a word was spoken by the criminal in self-defence.
(A) The criminal spoke not a word in self-defence
(B) The criminal in self-defence spoke no word.
(C)The criminal did not speak a word in selfdefence.
(D)The criminal spoke in self-defence not a word.
59. They have made a film based on this novel.
(A) A film was based on this novel and made.
(B) A film have been made based on this novel. (C) A film, based on this novel, has been made.
(D) A film has been based and made on this novel.
60. They must keep their word.
(A) Word must kept.
(B) Word must be kept.
(C) Word must keep.
(D) Word must be kept by one.

Directions (61-85): It the following passage, some of the words have been left out. First read the passage over and try to understand what it

Cloze test 1

India and 25 other countries agreed to the Copenhagen Accord even as other developing countries accepted it as an irreversible decision later. The Accord came out of....(61).... bargaining lasting almost 20 hours among....(62)... .of governments of some of then most....(63)... countries of the world. At....(64)....of the day on Saturday, India....(65)....to have given ground on some....(66)....but blocked intrusion on other red lines. It had become....(67)....within the first week of the ....(68)....that the best even the four emerging and. . . . (69) . . . . economies of the developing world were going to do was to defend the....(70)...economic resource sharing regimes.

61. (A) difficult (B) hard
(C) easy (D) early
62. (A) rulers (B) kings
(C) heads (D) chiefs
63. (A) influential (B) corrupted
(C) useless (D) beautiful
64. (A) middle (B) evening
(C) night (D) end
65. (A) proved (B) appeared
(C) viewed (D) cleared
66. (A) materials (B) thoughts
(C) issues (D) discussions
67. (A) evident (B) ambiguous
(C) vague (D) indecisive
68. (A) accord (B) talks
(C) issues (D) thoughts
69. (A) economic (B) political
(C) powerful (D) praiseworthy
70. (A) expected (B) existing
(C) resultant (D) consequential

Cloze test 2

The inevitable effect of mechanical production is uniformity, and although uniformity may lead to monotony, it need not lack beauty. In fact, modern improvement in popular....(71)....is mainly the result of better design ....(72).... standardised, goods; and the average ....(73)....is buying better designed goods, because those goods are....(74)....., because the problem of taste has been . .. .(75). .. .for him. Good taste is not always....(76)....and most people manage to get,...(77)....without it. It is fortunate, therefore, that so many of the...(78)....of life are now chosen for us by....(79).... Even among luxuries, the margin for....(80)....taste is constantly being reduced.

71. (A) craft (B) technology
(C) ideas (D) taste
72. (A) on (B) of
(C) in (D) for
73. (A) shopper (B) client
(C) man (D) businessmen
74. (A) gaudy (B) accessible
(C) reliable (D) durable
75. (A) tackled (B) simplified
(C) resolved (D) solved
76. (A) genuine (B) laboured
(C) impulsive (D) inborn
77. (A) ahead (B) along
(C) through (D) around
78. (A) amenities (B) comforts
(C) luxuries (D) necessities
79 (A) connoisseurs (B) artists
(C) experts (D) scientists
80. (A) local (B) particular
(C) impersonal (D) personal

Cloze test 3

One of the major causes of the fai lure of...(81)....countries on the economic front istheir....(82)....to evolve a judicious mixture of....(83)....substitution and export promotion. Today, Bambia ....(84)....on imports after its independence 20 years ....(85)....

81. (A) advanced (B) advancing
(C) developed (D) developing
82. (A) handicap (B) disadvantage
(C) inability (D) incapacity
83. (A) import (B) export
(C)scientific (D) invention
84. (A) banked (B) traded
(C) carried (D) expected
85. (A) since (B) ago
(C) earlier (D) back

KEY						
		53. C	60. B	67. A	74. C	81. D
41. D	47. B	54. B	61. A	68. B	75. A	82. C
42. B	48. D	55. D	62. C	69. C	76. D	83. A
43. C	49. C	56. B	63. A	70. B	77. B	84. C
44. C	50. A	57. C	64. D	71. B	78. C	85. B
45. B	51. A	58. A	65. B	72. B	79. C	
46. A	52. A	59. C	66. C	73. A	80. D	

పై ప్రశ్నపత్రాన్ని 'నంద్యాల అకాడమి' నిపుణుల బృందం రూపొందించింది.

(మిగతా రేపటి స్టడీలో)

అడ్మిషన్స్

జెఎన్‌టియు అనంతపురం

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ(జెఎన్‌టియు) అనంతపురం 2017-18 సంవత్సరానికి పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
◆ పిహెచ్‌డి, ఎంఫిల్, ఎంఎస్(రీసెర్చ్)
విభాగాలు: ఇంజనీరింగ్, సైన్సెస్, మేనేజ్‌మెంట్, హ్యూమానిటీస్
అర్హత: సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణత.
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా. యుజిసి/సిఎస్ఐఆర్/జెఆర్ఎఫ్/నెట్/స్లెట్/గేట్/జీప్యాట్/ఎంఫిల్ ఉన్నవారికి ప్రవేశ పరీక్ష నుంచి మినహాయింపు ఇస్తారు.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 1
వెబ్‌సైట్: http://jntua.ac.in/

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018
స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650
జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30
స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు. **విభాగాలు:** మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్పచర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. **చివరి తేదీ:** 2018 జనవరి 31
ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084. **చిరునామా:** Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075
వెబ్‌సైట్: www.ccrtindia.gov.in

'గోదారంగనాథ కల్యాణాన్ని విజయవంతం చేయాలి'

కరీంనగర్ కల్చరల్, జనవరి 6: చాత్తాద శ్రీవైష్ణవ వైదిక సంఘం ఆధ్వర్యంలో నేడు ఉదయం11.15నిమిషాలకు మంకమ్మతోటలోని బాలాజీ కల్యాణ మండపంలో నిర్వహించే గోదా రంగనాథ స్వామి కల్యాణాన్ని విజయవంతం చేయాలని అధ్యక్ష, కార్యదర్శులు సాత్పడి సత్యనారాయణాచార్యులు, పరాంకుశం శ్రీనివాసస్వామి తెలిపారు. శనివారం రాంనగర్‌లోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.


సమావేశంలో సంఘ బాధ్యులు

కమాన్‌పూర్ చెరువుకు సొబగులు

» కట్ట అభివృద్ధికి నడుంబిగించిన గ్రామస్థులు » విరాళాల సేకరణతో స్వయంగా అభివృద్ధి » ట్యాంక్‌బండ్ మాదిరిగా నిర్మాణం


చెరువు కట్టపై ఏర్పాటు చేసిన బెంచీలు

ఒకప్పుడు ఆ చెరువు కట్టపై తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు ఉండేవి. నడిచేందుకు వీలుండేది కాదు.. దుర్గంధం వెదజల్లేది. కానీ ఎవరో వస్తారు. ఏదో చేస్తారని ఆ గ్రామస్థులు ఎదురు చూడలేదు.. కట్ట దీన స్థితిని చూసి చేయిచేయి కలిపారు. సర్పంచ్‌తో కలిసి చెరువు అభివృద్ధికి నడుం బిగించి, కట్ట రూపు రేఖలు మార్చారు.


చెరువుకట్టపై ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహం

కొత్తపల్లి, జనవరి 4: కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ గ్రామం చెరువు కట్టపై గతంలో నడవడానికి కూడా ఇబ్బందిగా ఉండేది. ఇటీవల ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఈ రహదారి నిర్మాణానికి సీఆర్‌ఆర్ నిధుల నుంచి కోటి రూపాయలు మంజూరు చేయించి తారు రోడ్డును నిర్మించారు. తర్వాత సర్పంచ్ ఆరెఅనిల్ కుమార్ చెరువు కట్టను ఆహ్లాదకరంగా మినీట్యాంక్‌లా కొత్త శోభ తేవాలని పూనుకున్నాడు. గతంలోనే బతుకమ్మ ఏర్పాట్లలో భాగంగా విగ్రహాన్ని, చెరువు కట్టపై మెట్లను ఏర్పాటు చేశారు. అనంతరం రోడ్డు పనులు పూర్తయ్యాక రహదారి వెంబడి కొబ్బరి చెట్లు నాటించారు. మొక్కల కుండీలపై ఏర్పాటు చేసిన తెలంగాణ పండుగల చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. సాయంత్రం, ఉదయం సేద తీరడానికి చెరువు కట్ట వెంబడి బెంచీలను ఏర్పాటు చేశారు. ఇందుకు గాను సర్పంచ్ అనిల్ కుమార్ తనతో పాటుగా, గ్రామస్థుల సహకారంతో 5లక్షల విరాళాలు సేకరించారు. ఇందులో భాగంగా కట్టపై ఐదు విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. సర్వాయి పాపన్న, శివుడు, అబ్దుల్ కలాం, జ్యోతిరావు పూలే, శివాజీ, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలను ఏర్పాటు చేయనున్నా రు. ఈ రోడ్డు ఎలగందుల వరకు ఉండడంతో ఖిల్లాకు వెళ్లే పర్యాటకులను ఈ చెరువు కట్ట ఆహ్లాదపరుస్తుంది.

చెరువు కట్ట అభివృద్ధిని హర్షిస్తున్నాం.


బోనాల కిరన్ (గ్రామస్థుడు)

చెరువు కట్టను అభివృద్ధి చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నాం.. గతంలో ఎవరూ ఈ చెరువును పట్టించుకోలేదు. ఎమ్మెల్యే రహదారిని నిర్మించి గ్రామస్థులకు ఎంతో మేలు చేశారు. సర్పంచ్ ఆహ్లాదకరంగా ఉండేందుకు అభివృద్ధి చేస్తున్నాడు.

ప్రశాంత వాతావరణం నెలకొంది..


బొండ్ల మొండయ్య (గ్రామస్థుడు)

గతంలో ఈ చెరువు కట్టపైకి ఎవరూ వచ్చేవాళ్లం కాదు. ఈ రహదారి గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది. రహదారి నిర్మాణంతో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

జిల్లా పెటా టీస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 6: జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ వార్షిక క్యాలెండర్‌ను ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శనివారం రాత్రి ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం, తెలంగాణ అధ్యక్ష, కార్యదర్శులు కడారి రవి, అంతడుప్పుల శ్రీనివాస్, ఇన్ చార్జి డీవైఎస్‌వో సిద్ధారెడ్డి, ఉమ్మడి జిల్లా పెటా సంఘ అధ్యక్షుడు బాబు శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు తెలంగాణ ప్రభుత్వం మొండి చేయి

కరీంనగర్ రూరల్, జనవరి 6: నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపిస్తుందని బీజేవైఎం మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ అన్నారు. శనివారం గోపాల్‌పూర్ చౌరస్తాలో బీజేవైఎం నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరానికి బీజేపీ మండల అధ్యక్షుడు ఊరడి శివారెడ్డితో కలిసి హాజరై మాట్లాడారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న ప్రభుత్వం హామీని విస్మరించిందన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు ఎల్లాగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

» బీజేవైఎం మండల అధ్యక్షుడు నరేష్ గౌడ్



దీక్ష చేస్తున్న బీజేవైఎం నాయకులు

నిరుద్యోగ సమస్యలపై రిలే దీక్ష

కొత్తపల్లి, జనవరి 6: రాష్ట్రంలో పేరుకు పోయిన ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువమోర్చ మండలశాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లిలో బిజెవైయం మండల అధ్యక్షుడు బందెల సతీష్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు.

రైతు బజార్ ధరలు




పేరు	కిలో ధర. రూ.
టమాటలు	10.00
బెండకాయలు	50.00
పచ్చిమిర్చి	35.00
బీరకాయలు	60.00
కాకరకాయలు	50.00
ఉల్లిగడ్డ(తెల్లది)	40.00
క్యాబేజీ	40.00
వంకాయలు	30.00
బీన్స్	50.00
దొండకాయలు	40.00
గోరుచిక్కుడు	50.00
కూర అలసంద	30.00
చిక్కుడు కాయలు	55.00
కాలిఫ్లవర్	50.00
క్యారెట్	55.00
గంగవాయిలికూర	20.00
పుల్లకంద	40.00
చామగడ్డ	45.00
పాలకూర	30.00
కొత్తిమీర	40.00
ములగ కాయ	110.00
బీట్‌రూట్	50.00
వెల్లులి	60.00
మటన్ (పొట్టేలు)	500.00

పప్పులు

శనగ పప్పు	60.00
కందిపప్పు	62.00
పెసరపప్పు	65.00
మినప పప్పు	73.00
గోధుమ పిండి	26.00
గోధుమ రవ్వ	30.00
అటుకులు	38.00
శనగ పిండి	80.00
చింతపండు	135.00
ఎల్లిగడ్డలు	60.00
అల్లం	55.00
చక్కెర	36.00

బియ్యం ధరలు (క్వింటాలుకు రూ.)

రకాలు	పాతవి	కొత్తవి
బీపీటీ	3800	3600
హెచ్‌ఎంటి	4400	3400
స్వర్ణమసూరి	2800	2400
జైశ్రీరాం	4800	3900



-గణేష్‌నగర్

సినిమా

శివ	ప్రాజెక్టు 2
వెంకటేశ్వర	ఒక్క క్షణం
రాజా డీలక్స్	మాతంగి
సాయికృష్ణ	అమెజాన్ అడ్వంచర్
తీరందాజ్	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీ తిరుమల	టైగర్ జిందాహై (హి)
మమత	హలో
వెంకటసాయి	2 కంట్రీస్

ప్రతిమ మల్టిప్లెక్స్

స్క్రీన్-1: ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి (తె): 11ఉ, 1.45మ, 7.30రా, 10.15రా, టైగర్ జిందాహై (హి): 4.30సా,

స్కీన్-2: ఒక్క క్షణం (తె): 11.10ఉ, 7.40రా, 10.35రా, హలో (తె): 2.10మ, 4.50మ

-గణేష్‌నగర్

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	110.00	116.00
విత్‌స్కిన్	160.00	166.00
స్కిన్‌లెస్	190.00	200.00
బోన్‌లెస్	460.00	480.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	420.00
రిటైల్	(100)	480.00

-గణేష్‌నగర్

అత్యవసరం

ఎమర్జెన్సీ	108
సివిల్ ఆసుపత్రి	2243580
ప్రతిమ అంబులెన్స్	2235465
అంతిమ సంస్కార్ అంబులెన్స్	2241208

బ్లడ్ బ్యాంకులు..

సివిల్ ఆసుపత్రి	2240337
ప్రతిమ మెడికల్ కాలేజి	2216500/2216555
చల్మెడ మెడికల్ కాలేజి	2285565/2285130
సంజీవిని బ్లడ్ బ్యాంక్	2232343
లైఫ్ లైన్ బ్లడ్ బ్యాంక్	2265843
రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్	08786451199 2233077

బంగారం ధరలు

బంగారం
(24క్యారెట్లు) : 30,900
(22క్యారెట్లు) : 28,300
వెండి(కిలో) : 40,100

-గణేష్‌నగర్

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్ : ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు

ఇండేన్, హెచ్‌పీ : ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు

ఏజన్సీ పేరు	ఫోన్ నంబర్లు	ఆన్‌లైన్ బుకింగ్ నెంబర్లు
గంగా(హెచ్‌పీ)	2228274	9666023456
భార్గవి (హెచ్‌పీ)	2240751	9666023456
ప్రశాంత్(ఇండేన్)	2240764	9848824365
నిర్మల(భారత్)	2229144	9440156789
ఓం శ్రీ సాయిరాం(భారత్)	2225222	9440156789
వసుంధర(భారత్)	2259599	9440156781

ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునేందుకు అన్ని ఏజెన్సీలలో 24 గంటల సౌకర్యం

-కరీంనగర్, క్రైం

స్పోర్ట్స్ వార్తలు



విద్యార్థులకు ఒకినోవా కరాటే బెల్టుల ప్రదానం

కరీంనగర్ రూరల్, జనవరి 6: మండలంలోని నగునూర్ ఎస్‌పీఆర్ ఉన్నత పాఠశాలలో శనివారం ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే గ్రేడింగ్ టెస్టులు నిర్వహించారు. 35 మంది విద్యార్థులు హాజరై వారి నైపుణ్యాన్ని ప్రదర్శించగా వారి నైపుణ్యం బట్టి బెల్టులను, ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఒకినోవా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ కె వసంత్‌కుమార్, ప్రదీప్ కుమార్, ఎ శ్రీను, కె మల్లికార్జున్ గౌడ్, ఉపేందర్, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.



పంటలను పరిశీలించిన అధికారులు

కరీంనగర్ రూరల్, జనవరి 6: మండలంలోని మొగ్దుంపూర్, ఇరుకుల్ల, చామనపల్లి, చెర్లబూత్కూర్ గ్రామాలలో శనివారం డీఎంటీసీ శాస్త్రవేత్త అరుణశ్రీ, ఎంఏవో ప్రణీత సిబ్బందితో కలిసి గ్రామాలలో పర్యటించారు. పంటలను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎఈఓ బాలయ్య, అంజిరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

19 మంది మందుబాబులకు జైలుశిక్ష, జరిమానా

కరీంనగర్ క్రైం, జనవరి 7 : డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన 19 మంది వాహనదారులకు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ జిల్లాలోని వివిధ న్యాయస్థానాల న్యాయమూర్తులు తీర్పునిచ్చారు. మంచిర్యాల జిల్లా జైపూర్‌కు చెందిన పాకాల తిరుపతికి ఏడు రోజులు, కొత్తపల్లి మండలం శాంతినగర్‌కు చెందిన రాంబాబుకు నాలుగు రోజులు, మానకొండూర్ మండలం చెంజర్లకు చెందిన ఆదిమూల రత్నాకర్‌కు రెండు రోజులు జైలుశిక్ష, జరిమానా విధించారు. మొత్తం 19 మంది వాహనదారులకు 46,700 రూపాయల జరిమానా విధించారు.

నేడు ముగ్గుల పోటీలు

కరీంనగర్ కల్చరల్, జనవరి 6: జిల్లా, నగర, మేదరి సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ఉ.9 గంటలకు ప్రశాంతనగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నగర అధ్యక్షుడు రాజనర్సు తెలిపారు.

మండల స్థాయి వ్యాసరచన పోటీలు

చొప్పదండి, జనవరి 6: 'బాధ్యతాయుతమైన ఓటరుగా మారడం ఎలా' అనే అంశంపై ఈ నెల 10న ఎంఆర్‌సీలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో రాజస్వామి తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల విద్యార్థులు పోటీల్లో పాల్గొనవచ్చని, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను పోటీలకు పంపించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు కూడా ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు.

పల్లెలకు చేరిన 'నిఘా నేత్రాలు'

- ఫలించిన పోలీసుల వ్యూహం
- నేను సైతంలో ప్రజల భాగస్వామ్యం

గంగాధర, జనవరి 6 : కొత్త తరహా పంథాను అనుసరిస్తూ పోలీసులు పన్నిన వ్యూహంతో పల్లెల్లో నిఘా నేత్రాల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. సీపీ కమలాసన్ రెడ్డి ప్రవేశపెట్టిన 'నేను సైతం' కార్యక్రమంపై గంగాధర ఎస్సై స్వరూప్ రాజ్, పోలీసులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడంతో పల్లె పల్లె నుంచి ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో భాగస్వాములు అయ్యారు. ఎవరికి తోచిన మొత్తాన్ని వారు డీ డీల రూపంలో అందిస్తుండడంతో ప్రతి పల్లెలో నూ నిఘా నేత్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఏ గ్రామంలో ఏ నేరం జరిగిన క్షణాల్లో సమాచారం అందిపుచ్చుకునే విధంగా సీసీ కెమెరాలు దోహ దపడేలా గ్రామ



గర్శకుర్తిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

గ్రామాన ప్రధాన కూడళ్లలో నిఘా నేత్రాలను అమర్చుతున్నారు. నేను సైతంలో ప్రజలు మరింత భాగస్వాములు కావాలనే దృష్టితో శుక్రవారం గంగాధర చౌరస్తాలో ఎస్సై స్వరూప్ రాజ్ ఆధ్వర్యంలో సీపీ కమలాసన్‌రెడ్డితోపాటు పోలీస్ ఉన్నతాధికారులు, విద్యార్థులు, ప్రజలు భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం నిఘా నేత్రాల వల్ల చేకూరే ప్రయోజనాలను, ఫలితాలను సీపీ వెల్లడించిన విషయం తెలిసిందే. కొత్త తరహా పం థాను అనుసరించిన పోలీసులు నేరాల నియంత్రణకు ఎంతగానో దోహదపడే నిఘా నేత్రాల కొనుగోలుకు అవసరమైన నిధుల సేకరణ, సీసీ కెమెరాల ఏర్పాటులో సత్ఫాలితాలనే సాధించారు. ఇప్పటి వరకు నేను సైతం కార్యక్రమం ద్వారా మండలంలోని గర్శకుర్తి గ్రామ ప్రజలు 1 లక్షా 7 వేలను అందించగా, ఈ గ్రామంలోని ప్ర తి ప్రధాన కూడలిలో 6 అధునాతనమైన కెమెరాలను అమర్చారు. అదేవిధంగా గంగాధర మండల కేంద్రంలోని ప్రజలు 1 లక్షా 15 వేలను అందించగా ఇక్కడ 6 కెమెరాలు అమర్చారు. నాగిరెడ్డిపూర్ ప్రజలు 1 లక్షా 30 అందించగా 6 కెమెరాలు ఏర్పాటు చేయగా, బూర్గుపల్లిలో 95 వేలు అందించగా 5 కెమెరాలు, సర్వారెడ్డిపల్లిలో ప్రజలు, వ్యాపారులు 5 లక్షల రూపాయలు అం దించగా 9 సీసీ కెమెరాలను అమర్చారు. ఇవే కాకుండా ప్రతి గ్రామం నుంచి అందిన డబ్బుతో ప్రతి పల్లెలోనూ నిఘా నేత్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

'సేఫ్ గంగాధర'గా మార్చుతాం

-స్వరూప్ రాజ్, ఎస్సై, గంగాధర



నేను సైతం కార్యక్రమం ద్వారా ప్రజలను భాగస్వాములను చేస్తూ ప్రతి పల్లెలో నిఘా నేత్రాలను ఏర్పాటు చేసి సేఫ్ గంగాధర మండలంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. నిఘా నేత్రాల ఏర్పాటుతో నేరరహిత ప్రాంతాలుగా పల్లెలను మార్చి ప్రజలు శాంతియుత వాతావరణంలో ఉండేలా చేయడానికి శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నం. డీడీలతో అధునాతన సీసీ కెమెరాలను కొనుగోలు చేసి గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి వ్యక్తి తనవం తు సహకారాన్ని అందిస్తే సీపీ అమలు చేసిన నేను సైతం కార్యక్రమం, వ్యూహం సఫలం కావడం ఖాయమే.

'మ్యాథమెటిక్స్ సెలబ్రేషన్స్-2017' బుక్ లెట్ ఆవిష్కరణ

కరీంనగర్ టౌన్: చొప్పదండి మండలం రాఘంపేటకు చెందిన నలుమాసు లింగయ్య మెమోరియల్ ట్రస్టు 10వ తరగతి విద్యార్థులు 10 జీపీఏ, 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు రూపొందించిన మ్యాథ మెటిక్స్ సెల బ్రేషన్స్ -2017 బుక్‌లెట్‌ను జిల్లా విద్యా శాఖాధికారి వెంకటేశ్వర్లు శనివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. డీఈవో మాట్లాడుతూ అన్ని విషయాలలో విద్యార్థులు పాటించాల్సిన సూచనలు ఒకేచోట చేర్చి అన్ని ప్రభుత్వ పాఠశాలకు అందజేయడం అభినందనీయమని అన్నారు. నలుమాసు లింగయ్య మెమోరియల్ ట్రస్టు ప్రతి సంవత్సరం రాగంపేటలో టాలెంట్ టెస్ట్ నిర్వహించి నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం వాటితో పాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ బుక్ లెట్ అందజేస్తున్నామని నిర్వహకులు నలు మాచు సుదర్శనం, నలుమాచు హరిప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి రాజాస్వామి, టీఎస్‌జీహెచ్‌ఎంఎ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు పిఎం.షేక్, లక్ష్మన్‌రావు, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



కమ్యూనిటీహాల్‌కు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే శోభ

చొప్పదండి, జనవరి 6: మండలంలోని గుమ్లాపూర్, మంగళపల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బొడిగె శోభ శనివారం భూమిపూజ చేశారు. గుమ్లాపూర్‌లో వైకుంఠదామం నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఉపాధి హామీలో భాగంగా దీని నిర్మాణం చేపట్టనుండగా ఆమె పనులను ప్రారంభించారు. అదే విధంగా గుమ్లాపూర్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర స్వాగత తోరణాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. జాతరలో నీటి ఎద్దడి నివారణకు నిధు లు మంజూరు చేస్తానని ఈ సందర్భంగా హా మీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ భూంరెడ్డి, సర్పంచ్ ముస్కె వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ విజయ, బత్తుల లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

మంగళపల్లిలో ఎస్సీ కమ్యూనిటీ భవనం

మండలంలోని మంగళపల్లిలో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. 5 లక్షలతో కమ్యూనిటీ భవన నిర్మాణం చేపట్టనున్నారు. గ్రామానికి చెందిన ఓ యువతికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూంరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, సర్పంచ్ అంజమ్మ, మాజీ ఎంపీపీ వెల్మ మల్లారెడ్డి, బత్తిని బుచ్చయ్య, వెల్మ శ్రీనివాస్ రెడ్డి, గాండ్ల లక్ష్మణ్, మంద నర్సయ్య, కొత్త గంగారెడ్డి, మాచర్ల వినయ్, ఎడవెల్లి రాజారాం, టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య సేవలను వినియోగించుకోవాలి

రామడుగు: ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బొడిగె శోభ అన్నారు. శనివారం రామడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధుల నిర్ధారణ, నివారణ కార్యక్రమాన్ని డీఎం అండ్‌హెచ్‌వో రాజేశంతో కలిసి ప్రారంభించారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రులు,ఆరోగ్య కేంద్రాల్లోనే ప్రసవాలు చేయించుకోని కేసీఆర్ కిట్‌లను వినియోగించుకోవాలని సూచించారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటి సారి కార్యక్రమాన్ని ఇక్కడే ప్రారంభించం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వీర్లకవిత, ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, పీవో జవేరి, ఎంవో నవీనా, కట్కకం రవీందర్, జగన్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ ఎన్నికల్లో ఊపందుకున్న ప్రచారం

గంగాధర, జనవరి 6 : గంగాధర, ఆచంపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. మండల కేంద్రంలో టీఆర్ఎస్ అభ్యర్థి మడ్లపల్లి శ్రీనివాస్, బీ జేపీ అభ్యర్థి పెరుక శ్రవన్‌కుమార్, ఆచంపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల మనోహర్, టీఆర్ఎస్ అభ్యర్థి పర్నె రాంరెడ్డి, టీడీపీ అభ్యర్థి సత్తయ్య, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలిచి ఇంటింటా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రచారానికి కేవలం 4 రోజులే గడువు ఉండడం వల్ల అభ్యర్థులు ప్రచారం వేగవంతం చేశారు. ఇంటింటా తిరుగుతూ ప్రాచారం చేస్తున్నారు. పార్టీలకు చెందిన వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు కుల సంఘాలు, స్వశక్తి సంఘాలు, యువజన సంఘాలు, కుల పెద్దలతో మంతనాలు సాగిస్తూ మచ్చిక చేసుకునే పనిలో నిమగ్నం అయ్యారు. ఆచంపల్లి ఎంపీటీసీ పరిధిలో ఆచంపల్లి గ్రామంతో పాటు చిన్న ఆచంపల్లి, ఒద్యారం గ్రామాలు ఉండగా, గంగాధర ఎంపీటీసీ పరిధిలో గంగాధరతో పాటు మంగపేట, పత్తికుంటపల్లి, గంగాధర చౌరస్తా ఉన్నాయి. అయితే అన్ని గ్రామాల్లోనూ తమ తమ అభ్యర్థుల పక్షాన వారి మద్ధతుదారులు, వివిధ ప్రాంతాల నుంచి వెళ్లి ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రూపులుగా విడిపోయి ప్రచార పర్వాన్ని సాగిస్తున్నారు. ఎంపీటీసీగా కొనసాగుతూ అకాల మరణం చెందిన పెరుక మల్లారెడ్డి తనయుడు పెరుక శ్రవన్‌కుమార్, టీఆర్ఎస్ అభ్యర్థి మడ్లపల్లి శ్రీనివాస్ ఇద్దరు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కాగా, ఇరువురు పోటా పోటీగా ప్రచారాన్ని సాగిస్తున్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

ఆచంపల్లి గ్రామంలో కాం గ్రెస్ అభ్యర్థి పురుమల్ల మనోహర్, టీఆర్ఎస్ అభ్యర్థి రాంరెడ్డి, టీడీపీ అభ్యర్థి సత్తయ్య, స్వతంత్రులు నువ్వా నేనా అన్న తీరులో ప్రచారం చే స్తూ ముందుకు సాగుతున్నారు. ఎంపీటీసీల మరణంతో ఏర్పడిన ఈ రెండు గ్రామాల ఖా ళీల్లో జరుగుతున్న ఎన్నికలను ఆచంపల్లిలో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలు, గంగాధరలో బీజేపీ, టీ ఆర్ ఎస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని పావులు కదుపుతున్నారు. రెండు గ్రామాల్లో జరుగుతున్న ఎంపీటీసీ స్థానాలను ఎలాగైన కైవలం చేసుకోవాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే శోభ పార్టీ శ్రేణులను రెండు గ్రామాల్లో పాగావేయించి ప్రచారాన్ని చేయిస్తుండగా, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు కూడా తమ అభ్యర్థుల పక్షాన ప్రచారం చేస్తున్నారు.

సంక్షిప్తంగా..

కష్ట పడి కాదు ఇష్టంతో చదవాలి

గంగాధర, జనవరి 6 : విద్యార్థులు ప్రతి సబ్జెక్టును కష్టపడకుండా ఇష్టంతో చదవాలని అభ్యాసనాభివృద్ధి రాష్ట్ర పరిశీలికుడు మంకు రాజయ్య సూచించారు. గంగాధర మండలం ఒద్యారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన సందర్శించి ఉపాధ్యాయులు చేస్తున్న విద్యాబోధన, విద్యార్థుల ప్రగతిని పలు రకాల ప్రశ్నలు గుప్పించి విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు. ఉపాధ్యాయులు బోధించే అంశాలను పాఠశాలలోనే కాకుండా ఇంటి వద్ద కూడా పట్టుదల, శ్రద్ధతో చదివితే మంచి ఫలితాలు సాధించే అవకాశాలు ఉంటాయని అన్నారు. 3 ఆర్ఎస్, సీసీఇ అమలు తీరు, జవాబు పత్రాలను పరిశీలించారు. తెలుగు, ఆంగ్లం, గణితంపై విద్యార్థులు పట్టు సాధించడానికి ప్రయత్న లోపం లేకుండా చదువుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల ఆవరణలో ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి వాటి సంరక్షణను చేస్తున్న తీరును తెలుసుకుని విద్యార్థులను అభినందించారు. రాజయ్య వెంట హెచ్ఎం మనోహర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్యులు

రామడుగు, జనవరి 6: మండలంలోని లక్ష్మీపూర్‌లోని టన్నెల్ హౌజ్ వద్ద మేల్, మ్యాక్స్ క్యూర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యులు సుమారు 500 మంది రోగులకు ఈసీజీ, రక్త పరీక్షలు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హరీష్, మనోజ్, రామ కృష్ణ, కుమార్ మెగా ఇంజనీరింగ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం

రామడుగు,జనవరి 6: వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తున్నందుకు సీఎం కేసీఆర్, ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యే బొడిగె శోభల చిత్ర పటానికి రామడుగులో శనివారం టీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. మండల రైతు సెల్ అధ్యక్షుడు పురం శ్రీని వాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమంలో జడ్పీ టీసీ వీర్ల కవిత, ఎంపీ పీలు పాల్గొని క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జూపాక కరుణాకర్, మీడి యా సెల్ అధ్యక్షుడు మ్యాన మురళీ .దర్, ఎల్కపల్లి లచ్చయ్య, జగన్, అజీజ్ పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్ తనిఖీ

రామడుగు,జనవరి 6: రామడుగు మోడల్‌స్కూల్‌ని రాష్ట పరిశీలకుడు శ్రీనివాస్, సలీమ్‌లు తనిఖీ చేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలపై ఆరా తీశారు. కార్యక్రమాల ద్వారా విద్యార్థులు నేర్చుకున్న పురోగతి ఏ విధంగా ఉందో తెలుసుకొన్నారు.

వైద్యఆరోగ్యశాఖలో పోస్టుల భర్తీ వివరాలపై అభ్యంతరాల స్వీకరణ

సుభాష్‌నగర్, జనవరి 6: జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో ఎన్‌సీడీ స్కీంలో ఖాళీగా ఉన్న పోస్టులను దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలను www. karimnagar. telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే బ్లడ్ బ్యాంకు స్కీంలో ఖాళీగా పోస్టులకు ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను కూడా పొందుపరిచినట్లు పేర్కొన్నారు. ఎన్‌సీడీ కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పరిశీలించుకొని ఏదైనా అభ్యంతరాలుంటే సంబంధిత నకలు పత్రాలను జతపరిచి లిఖితపూర్వకంగా ఈ నెల 8న సాయంత్రం 5 గంటలలోపు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

ఐటీ టవర్‌తో వెయ్యి మందికి ఉద్యోగాలు

- అభివృద్ధితో ప్రజల రుణం తీర్చుకుంటాం
- చిరస్థాయిగా నిలిచేలా రూ.250 కోట్ల పనుల పైలాన్ ఆవిష్కరణ
- 2019 ఎన్నికల్లో రాష్ట్రంలోనే రెండో నగరంగా అభివృద్ధి చేస్తాం
- ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ టౌన్, జనవరి 6: కరీంనగర్‌లో నిర్మించతలపెట్టిన ఐటీ టవర్ నిర్మాణంతో దాదాపు పది ఐటీ కంపెనీలు ఇక్కడికి వస్తాయని, వాటి ద్వారా వెయ్యి మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. అలాగే కాంగ్రెస్ పాలనలో ధ్వంసం, విధ్వంసమైన కరీంనగర్ లోని ప్రధాన, అంతర్గత రహదారులను 250 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని



పైలాన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, మేయర్

చెప్పారు. సోమవారం రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖమంత్రి కేటీ రామారావు జిల్లా కేంద్రంలో ఐటీటవర్, 250 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పైలాన్‌ను ఆవిష్కరించనున్నందున ఎమ్మెల్యే గంగుల కమలాకర్ శనివారం ఏర్పాట్లను మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఉజ్వలపార్కు సమీపంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఐటీ టవర్ నిర్మాణ ప్రారంభోత్సవానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈనెల 8న ఉదయం 10 గంటలకు మంత్రి కేటీఆర్ కరీంనగర్‌కు చేరుకొని ఉజ్వల పార్కు వద్ద ఐటీ టవర్ నిర్మాణానికి భూమిపూజ చేసి అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారని అన్నారు. అనంతరం వన్ టౌన్ ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో 250 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సంబంధించిన పైలాన్‌ను ఆవిష్కరిస్తారని చెప్పారు.

ఐటీ పార్కు ఏర్పాటు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐటీ పార్కు పనులు వేగవంతం చేసి శంకుస్థాపనతో తొలి అడుగు వేయనుందని చెప్పారు. ఐటీ టవర్ నిర్మాణ పనులు 9 నెలల్లో పూర్తవుతాయని చెప్పారు. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో అమెరికాకు వెళ్లి అక్కడి ఐటీ కంపెనీలతో చర్చిస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ పూర్తిగా ధ్వంసం, విధ్వంసం అయిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ తొలి పర్యటనలో కరీంనగర్ రూపురేఖలు మార్చేందుకు కరీంనగర్ సిటీ రెన్యూవేషన్ పథకం కింద అభివృద్ధి పనులు చేపట్టేందుకు వంద కోట్ల రూపాయలను మంజూరు చేశారన్నారు. ఇవి కాకుండా రెండేళ్లలో ఏడాదికి వంద కోట్ల చొప్పున 200 కోట్లు, అదనంగా కరీంనగర్‌కు 47 కోట్ల రూపాయలను మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కేటాయించారని, అలాగే మరో మూడు కోట్ల రూపాయలు ప్రత్యేక నిధులు కూడా ఇచ్చారని, మొత్తం 250 కోట్ల రూపాయలతో నగరంలోని అంతర్గత రోడ్లన్నింటిని అభివృద్ధి చేస్తామన్నారు. 2019 ఎన్నికల వరకు మానేరు రివర్ ఫ్రంట్, సస్పెన్షన్ బ్రిడ్జీ, ఐటీ టవర్, బీసీ స్టడీ సర్కిల్, అంతర్గత రోడ్ల అభివృద్ధి పనులన్నింటిని పూర్తిచేసి రాష్ట్రంలోనే కరీంనగర్‌ను రెండవ మహానగరంగా తీర్చిదిద్దుతామని కమలాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు, టీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్, ఆర్అండ్‌బీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నూతన ఏరియాలకు వర్షకాలంలోపు మిషన్ భగీరథ నీరు

- ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్

తిమ్మాపూర్, జనవరి 6: నూతన ఏరియాలకు వర్షకాలంలోపు మిషన్ భగీరథ ద్వారా నీరు అందిస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మండలంలోని ఎల్ ఎండీ కాలనీలోగల మిషన్‌భగీరథ వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశానికి హాజరు కావాల్సిన మంత్రి ఈటల రాజేందర్ సమావేశం పూర్తయిన అనంతరం రావడం జరిగింది. అప్పటికే సమావేశం పూర్తికావడంతో రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితాసబర్వాల్ హైదరాబాద్ బయల్దేరే సమయంలో మంత్రి ఈటల వచ్చారు. వారితో కొద్దిసేపు మాట్లాడిన ఈటల రాజేందర్ వారు వెళ్లిపోయిన అనంతరం తిరిగి విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటింటికీ నల్లానీరు ఇవ్వకపోతే రాబోయే ఎన్నికల్లో ఓట్లు అడగమని, దానికోసం రెండు సంవత్సరాల్లోనే మిషన్ భగీరథ పనులు పూర్తి చేసుకొని ఈ నెల 30వ తేదీలోపు బల్క్ వాటర్‌ను ఇవ్వబోతున్నామని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామాలకు నూతన పైపులైన్లు వేసినట్లు, కొన్ని నూతన ఏరియాలకు పనులు పూర్తి చేయాల్సి ఉందని, కొత్త ఏరియాల్లో వర్షకాలంలోపు నీరు ఇస్తామన్నారు. కరీంనగర్ జిల్లాలో ఎల్లంపల్లి, పోచంపాడు, మిడ్ మానేరు. ఎల్ఎండీ, బీమ్ ఘన్‌పూర్ ప్రాజెక్టుల ద్వారా నీరు ఇచ్చామన్నారు. అనంతరం వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. అనంతరం ఎల్ఎండీ కాలనీలోని నీటిపారుదలశాఖ విశ్రాంతి భవనంలో మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, మానకొండూర్, కోరుట్ల ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి, మిషన్ భగీరథ సీఈ జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

'అఖిల పక్షంతో చర్చించి నిర్ణయించాలి'

టవర్‌సర్కిల్, జనవరి 6: తలాక్‌పై మోదీ ప్రభుత్వం హడావిడిగా నిర్ణయం తీసుకోవడం సరికాదు, అఖిల పక్షంతో చర్చించి నిర్ణయించాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేదునూరి జ్యోతి అన్నారు. శనివారం నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షురాలు మల్లవ్వ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జీఎస్టీ వల్ల పేదలపై మరింత భారం పడుతుందని దీనిని 18 శాతం విధించడం అన్యాయమని, వెంటనే జీఎస్టీని తొలగించాలని డిమాండ్ చేశారు. మహిళలు, పసిపిల్లలపై అఘాత్యాలు పెరిగిపోతున్న ప్రభుత్వాలు నియంత్రించడంలో విఫలమైందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కూన శోభారాణి మాట్లాడుతూ మంత్రివర్గంలో ఒక్క మహిళను కూడా తీసుకోకపోవడం సిగ్గు చేటన్నారు. ఈ సమావేశంలో నాయకులు గూడెం లక్ష్మి, కొట్టె అంజలి, స్వరూప, మల్లమ్మ, అరుణ, పద్మ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ముత్యాల ముగ్గుల పోటీలు

- వేదిక కరీంనగర్ భగత్‌నగర్ వివేకానంద పాఠశాల...
- ఉదయం తొమ్మిది గంటల నుంచి ప్రారంభం

కరీంనగర్ కల్చరల్, జనవరి 6: ప్రజల అభిమానాన్ని విశేషంగా చూరగొంటున్న పాఠకుల మానస పుత్రిక ఆంధ్రజ్యోతి దిన పత్రిక సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఆదివాం ముత్యాల ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నది. ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలకు రాష్ట్రస్థాయిలో స్పాన్సర్లుగా టాటా జెమినీ టీ... టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు, జిల్లా స్థాయిలో వికాస్ డిగ్రీ కళాశాలలు, హరిహర జువెల్లర్స్ వ్యవహరిస్తున్నాయి. ఆదివారం ఉదయం 9 గంటలకు కరీంనగర్‌లోని భగత్‌నగర్ వివేకానంద విద్యానికేతన్ ఆవరణలో పోటీలు ప్రారంభం అవుతాయి. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు 5 వేలు, 3 వేలు, 2 వేల రూపాయల నగదు బహుమతులతోపాటు కన్సోలేషన్ బహుమతులు కూడా అందించనున్నారు. ఈ పోటీలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో 80కి పైగా కేంద్రాల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. పోటీల్లో పాల్గొనే మహిళలు, యువతులు విధిగా తొమ్మిది గంటలలోపే పోటీలు జరిగే భగత్‌నగర్‌లోని వివేకానంద విద్యానికేతన్ పాఠశాలకు చేరుకోవాలి. ఆయా జిల్లాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు.

పోటీల్లో పాల్గొనేవారికి సూచనలు

- మహిళలు మాత్రమే పాల్గొనాలి.
- ముగ్గు, రంగులు, పువ్వులు వగైరా సామగ్రి వారే తెచ్చుకోవాలి.
- చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి.
- ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు చెప్పగలిగి ఉండాలి.
- ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం రెండు గంటలు.
- ముగ్గు ఐడియా లేదా డిజైన్‌కు (ఆలోచనకు) 5 మార్కులు, లుక్‌కు (అందానికి) 15 మార్కులు.. మొత్తం 20 మార్కులు ఉంటాయి.
- ముగ్గును చేతితోనే వేయాలి. గొట్టాలు, బద్దలు వంటివి ఉపయోగించి వేస్తే వచ్చిన మార్కుల్లో నుంచి మూడు మార్కులు కట్ చేస్తారు. అయితే జల్లెడను ఉపయోగించవచ్చు.
- ముగ్గుల్లో గొబ్బెమ్మల వంటివి అమర్చవచ్చు. అవి తప్ప ఇతరత్రా వస్తువులను ఎక్కువగా అమర్చకూడదు. ముగ్గుకు అదనపు అందం ఇవ్వడానికి ఇతర వస్తువులను వాడాలి తప్పితే ఆ వస్తువులనే ప్రధానాంశంగా చేసుకోకూడదు. ఇళ్ల నుంచి కలశాలు, అందమైన ఇతర వస్తువులు తీసుకువచ్చి అమర్చి, వాటి చుట్టూ తూతూమంత్రంగా ముగ్గు వేయరాదు. అలా చేసినవారికి మరో మూడు మార్కులు కట్ చేస్తారు.

అప్ టూ డేట్

కార్పొరేషన్‌కు కొత్త హంగులు

- కార్యాలయంలో పాత భవనం కూల్చివేత
- వాహనాలకు రంగులు
- కార్మికులకు స్వచ్ఛ సర్వేక్షణ్ జాకెట్లు



నగరపాలక సంస్థ కార్యాలయం

కరీంనగర్ టౌన్, జనవరి 6: నగరపాలక సంస్థకు కొత్త శోభ సంతరించుకుంటోంది. సోమవారం రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు, కేంద్రం నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం కరీంనగర్‌కు వస్తుండడంతో స్వచ్ఛ కరీంనగర్‌గా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ అధికారులు, పాలకవర్గం హడావుడిగా ఏర్పాట్లు చేస్తోంది. మంత్రి కేటీ రామారావు ఐటీ టవర్, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తర్వాత నగరపాలక సంస్థలో కార్పొరేటర్లతో కొద్దిసేపు సమావేశమయ్యే అవకాశాలుండడంతో కార్పొరేషన్‌లోని చెత్తాచెదారాన్ని తొలగించడంతోపాటు గోడలకు పట్టిన బూజును దులిపివేస్తున్నారు. కార్యాలయంలోని విభాగాల్లోని పాత ఫర్నిచర్, రికార్డులను తొలగించి, అక్కడక్కడ పెయింటింగ్స్ వేశారు. పలుచోట్ల డస్ట్‌బిన్స్ కూడా ఏర్పాటు చేశారు. అలాగే రెవెన్యూ విభాగం ఆధునీకరణ పనులను వేగంపెంచి అదే రోజు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 2014 ఆగస్టు 5న సీఎం కేసీఆర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆవిష్కరించిన కరీంనగర్ సిటీ రెన్యూవేషన్ శిలాఫలకం, మూసివేసిన ద్వారానికి ఇరువైపులా రంగులు వేసి అందంగా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే కార్యాలయ ఆవరణలోని శానిటేషన్ సిబ్బంది వినియోగిస్తున్న పాత భవనాన్ని కూల్చివేశారు. చెత్తాచెదారాన్ని తరలించే ట్రాక్టర్లు, ఆటోలు, మంచినీటి ట్యాంకర్లకు రంగులు వేశారు. రిక్షాలు, ట్రాక్టర్లలోని పగిలిపోయిన చెత్తడబ్బాలను తొలగించి కొత్తవాటిని ఏర్పాటు చేశారు. నగరంలోని ప్రధాన రహదారులు, ముఖ్యకూడళ్ల వద్ద తడి, పొడిచెత్త డబ్బాలతో ఏర్పాటు చేసిన ఆకర్షణీయంగా ఉండే స్టాండ్‌లను పెట్టించారు. బ్యానర్లను తొలగిస్తున్నా రు. మరోవైపు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పబ్లిక్ టాయిలెట్లను ఏర్పాటు చేశారు. కార్మికులు, అధికారులు, ఉద్యోగులు స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రత్యేక జకెట్లతో విధులు నిర్వహిస్తున్నారు. ఇటు మంత్రి కేటీఆర్ రావడం మరోవైపు స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం కూడా పర్యటించనుండడంతో నగర రూపురేఖలు మారుస్తున్నారు. ఆదివారం కూడా ఏర్పాట్లను ముమ్మరం చేస్తామని అధికారులు తెలిపారు.

గత వైభవాన్ని చాటి చెప్పేలా అభివృద్ధి

- మంత్రి ఈటల రాజేందర్
- కోటిలింగాలలో బోటింగ్ ప్రారంభం



మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

వెల్గటూర్, జనవరి 6: గత వైభవాన్ని చాటి చెప్పేలా కోటిలింగాలను అభివృద్ధి చేస్తామని ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మండలంలోని కోటి లింగాలలో శనివారం బోటింగ్ ప్రారంభించారు. పర్యాటక శాఖ మంజూరు చేసిన బోట్లకు శాతకర్ణి, పులోమావిగా నామకరణం చేశారు. కోటిలింగాల శాతవాహనుల తొలి రాజధానిగా చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించిందని, రానున్న రోజుల్లో కోటిలింగాలను పర్యాటక కేంద్రం గా అభివృద్ధి చేస్తామని అన్నారు.

కోటిలింగాలలో అతిథి గృహం, రెస్టారెంట్‌లు నిర్మించి మరిన్ని బోట్లు మంజూరు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. తెలుగు మహా సభలో కోటిలింగాల, తెలుగు భాషకు పుట్టినిల్లులైన కరీం నగర్ గడ్డను ప్రస్తావించని కవి లేడని అన్నారు. ధర్మపురి, వేములవాడ, కొండగట్టు ఆలయాల అభివృద్ధికి సీఎం కృషి చేస్తున్నారని అన్నారు. చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ సూచించిన పనులకు నిధులు మంజూరు చేసి వందకు వంద శాతం పనులు చేపట్టి అభివృద్ధి చేసా_మని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, ఐడీసీ చైర్మెన్ ఈద శంకర్ రెడ్డి, కొరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, జడ్పీ చైర్మెన్ తుల ఉమ, కలెక్టర్ శర త్, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ చంద్ర శేఖర్‌రావు, ఎంపీపీ శ్రీనివాస్‌రావు, జడ్పీటీసీ గంగుల పద్మ, సర్పంచ్ యా గండ్ల కవిత తిరుపతి, ఎంపీటీసీ శంకరయ్య, కోటి లింగాల ఆలయ చైర్మెన్ నారాయణరావు, ఏఎంసీ చైర్మెన్ ముల్కాల గంగారాం, ధర్మపురి ఆలయ చైర్మె న్ శ్రీకాంత్‌రెడ్డి, వెల్గ టూర్, ధర్మపురి పీఏ సీఎస్ చైర్మెన్లు పొనుగోటి రాంమోహన్‌రావు, బాదినేని రాజేందర్ నాయ కులు రమ ణారావు, గజ్జెల స్వామి, పత్తిపాక వెంకటేష్, గాజుల సతీష్, దొరిశెట్టి వెంకటయ్య, మూగల సత్యం, పడిదం నారాయణ పాల్గొన్నారు.

మంత్రికి ఘన స్వాగతం

మంత్రి ఈటల రాజేందర్, ఐడీసీ చైర్మెన్ ఈద శంకర్ రెడ్డి, చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, కోటి లింగాలకు చేరుకోగానే ఎంపీపీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో డప్పు చప్పుల్లతో ఘన స్వాగతం పలికారు. ఆలయ పూజారులు నాగరాజు శర్మ, సంజీవ్ శర్మ, అన్వేష్ శర్మలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎంపీపీ శ్రీనివాస్‌రావు, ఆలయ చైర్మెన్ నారాయణరావు, ఈవో మారుతిలు స్వామివారి శేష వస్త్రంతో అతిథులను సత్కరించారు.

రాష్ట్రంలో ఇసుక మాఫియా రక్తపాతం సృష్టిస్తోంది

- ఇసుక మాఫియా డాన్ కేటీఆర్
- జేఏసీ నేతల ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ కొదండరామ్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల / తంగళ్లపల్లి జనవరి 6 : రాష్ట్రంలో ఇసుక మాఫియా రక్తపాతాని సృష్టిస్తుంది. ఇసుక మాఫియా అధిపత్యానికి నేరేళ్ల, సిద్ధిపేట తొవ్వగా మారింది. ప్రభుత్వం ఇసుక మాఫియా పక్షమా.... ప్రజల పక్షంగా నిలుస్తుందా తేల్చుకోవాలిని వామపక్ష పార్టీలు, జేఏసీ నేతలు ఆగ్రహాం వ్యక్తం చేశారు. సిరిసిల్ల మానేరు వాగు నుంచి వందలాది ఇసుక లారీలు హైదరాబాద్‌కు వెళ్తుండగా జరుగుతున్న ప్రమాదాలను ప్రశ్నించిన వారిపై పోలీస్ చర్యలు, ఇసుక లారీ ప్రమాదంతో మృతిచెందిన ఘటనలో అడ్డుకున్న నేరేళ్ల గ్రామస్థులు పోలీస్ చర్యకు గురైయిన వారికి భరోసాగా వామపక్ష పార్టీలు, జేఏసీ నేతలు శనివారం సిద్ధిపేట జిల్లా కేంద్రం నుంచి సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరేళ్ల గ్రామం వరకు పాద యాత్ర నిర్వహించారు. పాదయాత్రకు అడుగడుగుఆ సంఘీ భావం పలికారు కొదండరాం పిల్లలతో పాటు పెద్దల వరకు అందరిని పలకరిస్తూ పాదయాత్ర కొనసాగించారు. ప్రజా కాళాకారులు ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తూ పాటలు పాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగసభలో సీపీఐ, సీపీఐఎం, సీపీఐఎంఎల్, న్యూడెమోక్రసీ, ఎంసీపీఐ, పార్వర్డ్ బ్లాక్, ఆర్ఎస్పీ, టీజేఏసీ, టీపీఎఫ్, ఇతర ప్రజాసంఘాలు నేరేళ్లకు తరలివచ్చి నేరేల్ల బాధితులకు మేమున్నామంటూ భరోసా కల్పించారు. పాదయాత్రకు నాయకత్వం వహిస్తూ వచ్చిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, టీజేఏసీ రాష్ట్ర చైర్మన్ ప్రొపెసర్ కొదండరాంలు ఇసుక మాఫియా ఆగడాలపై అగ్రహాం వ్యక్తం చేస్తూ నేరేళ్ల బాధితులకు న్యాయం జరిగేవరకు పోరాటాన్ని కోనసాగిస్తామని స్పష్టం చేశారు. బాధితులను ఊరురా తీసుకోనివెళ్లి వారి బాధను తెలుపుతూ ప్రజలే ప్రశ్నించే విధంగా చేస్తామని హెచ్చరించారు. బహి రంగ సభ వద్ద బాధితులు తమ గోడును వెలబోసుకున్నారు. కేటీఆర్ అక్రమ ఇసుక ట్రాక్లను అడ్డుకుంటే తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని, మా ప్రాణాలు పోయినా కేసులు విరమించుకోమని అన్నారు. పాదయాత్రలో సీపీఐఎంఎల్ న్యూడోమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి రంగారావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు చలపతిరావు, ఫార్వర్ట్ బ్లాక్ సురేందర్, తాంద్ర కుమార్, కృష్ణ, జేఏసీ చైర్మన్ బొజ్జ కనకయ్య. సీపీఐ జిల్లా కార్యదర్శి వేణు సీపీఎం కార్యదర్శ పంతం రవి, మల్లారెడ్డి, నరహారి, తాంఢ్ర కుమార్; బానయ్య, గుర్రం రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

త్యాగయ్యను స్మరించుకోవడం పూర్వజన్మ సుకృతం

- ఆలయ ఈవో దూస రాజేశ్వర్
- వేములవాడలో ఘనంగా శ్రీత్యాగరాజ ఉత్సవాలు ప్రారంభం



త్యాగయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు



కోలాటమాడుతున్న మహిళలు

వేములవాడ, జనవరి 6: లయబ్రహ్మ శ్రీత్యాగరాజ స్వామివారిని స్మరిస్తూ ఆరాధనోత్సవాలు జరుపుకోవడం పూర్వజన్మ సుకృతమని వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి దూస రాజేశ్వర్ అన్నారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో నాదబ్రహ్మ, లయబ్రహ్మ, సద్గురు శ్రీత్యాగరాజస్వామివారి 65వ ఆరాధనోత్సవాలను శనివారం ఆయన జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఆలయ ఈవో దూస రాజేశ్వర్ మాట్లాడుతూ సంగీత పితామహుడు శ్రీత్యాగరాజస్వామివారి ఆరాధనోత్సవాలను ప్రతి యేటా శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించుకునే అదృష్టం లభించడం వేములవాడ ప్రజలకు వరమని అన్నారు. శాస్త్రీయ కళలకు ప్రాచుర్యం కల్పించేందుకు ఇలాంటి ఉత్సవాలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. అంతకు ముందు ఆలయ స్థానాచార్యులు గోపన్నగారి శంకరయ్య ఆధ్వర్యంలోని అర్చకులు, వేద పండితుల బృందం స్వస్తి పుణ్యాహవచనము నిర్వహించిన అనంతరం శ్రీత్యాగరాజస్వామివారి చిత్రపటంతో మేళతాళాలు, కోలాటాల మధ్య పట్టణ వీధుల మీదుగా నగర సంకీర్తన గావిం చారు. మహిళలు, విద్యార్థులు కోలాటం ఆడి ఆకట్టు కున్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ నామాల ఉమ లక్ష్మీరాజం, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, ఆలయ ఏఈవోలు ఉమారాణి, దేవేందర్, ఈఈ ఎం.రాజయ్య, ఉత్సవాల ఇన్‌చార్జి కొంటెకర్ల రామయ్యశర్మ, పూర్వ ధర్మకర్త నందిపేట సుదర్శన్‌యాదవ్, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు పుల్కం రాజు, అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, శ్రీస్వామివారి దర్శనం కోసం వేములవాడకు వచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ వేదిక వద్దకు చేరుకుని శ్రీత్యాగరాజస్వామివారి చిత్రపటానికి నివాళులర్పించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.




సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఉల్లాసంగా ఉంటుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేలపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



మోటార్ సైకిల్ సూపర్‌మెన్!



సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలసిపోతాయి.

బోల్డ్‌డాగ్స్ ఎఫ్‌ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటో క్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒకదాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.

ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకోని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.

అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్‌ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.



పజిల్ పూరించండి

		9	
	7	2	
5	7	6	
4	6	?	8

జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పదాలు కనుక్కోండి



sun
boat
heart
snail
puppy
carrot

l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

జవాబులు

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(టాప్ నుంచి 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)
జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

తేట తెలుగు

దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం




నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి



వివేకానంద జయంతి ఏర్పాట్ల పరిశీలన

గణేశ్‌నగర్, జనవరి 6: ఈ నెల 12న స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో నగరంలోని శివ థియేటర్ కూడలి వద్ద ఉన్న వివేకానందుడి విగ్రహం చుట్టూ జంక్షన్ ఏర్పాటు పనులను నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ కార్పొరేటర్లు బండి సంజయ్, బోనాల శ్రీకాంత్ కొబ్బరికాయ కొట్టి పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు దిశానిర్దేశం చూపిన వివేకానందుడి జయంతిని ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వివేకానందుడి విగ్రహం వద్ద జంక్షన్ ఏర్పాటుకు కార్పొరేషన్ నుంచి 60 లక్షల 50 వేల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డీ ఎ కిరణ్ కుమార్, రాష్ట్ర అవార్డీ సత్తినేని శ్రీనివాస్, యువజన సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మేయర్ రవీందర్‌సింగ్, కార్పొరేటర్లు